For failure of the Government to complete the road works on which huge amounts have already been spent by the State.

To reduce the allotment of Rs. 12,42,700 for Civil works by Rs. 100

To discuss the failure of the Government to arrange to maintain the roads constructed by Planning & Development Department.

*Mr. Speaker :* Motions moved.

*Shri Krishnamachari :* I beg to move:

To reduce the allotment of Rs. 12,42,700 for Civil works by Rs. 100

గ్రామాలకు రోడ్ల సౌకర్యములు కలిగించుటకై ప్రభుత్వము సత్వర చర్యలు గైకొననందులకు.

To reduce the allotment of Rs. 12,42,700 for Civil works by Rs. 100

జిల్లా బోర్డులచే కట్టబడి రిపేరులేక చెడిపోయిన రోడ్ల విషయమై ప్రభుత్వము ఎట్టి చర్యలు తీసికోనందులకు.

To reduce the allotment of Rs. 12,42,700 for Civil works by Rs. 100

గ్రామ సమీపములోనున్న వరద కాలువల వలన గ్రామీణులకు కలుగుచున్న ఇబ్బందులను గుర్తించి వాటిపై వంతెనలు నిర్మించనందులకు.

*Mr. Speaker :* Motions moved.

*Shri K. Rajamallu*: I beg to move :

To reduce the allotment of Rs. 12,42.700 for Civil works by Rs. 100

To discuss the mismanagement of Civil Works Department.

*Mr. Speaker :* Motion moved.

*DEMAND No. XXXVI Local Administration — Rs. 45,100.*

*Shri Dodda Narasiah* : I beg to move.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

హుజూరునగరు తాలూకాలో పంచాయితీ బోర్డులు జరుపుట మాటి మాటికి వాయిదా వేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

హుజూరునగరు తాలూకాలోని పానుగోడు, వెలిదండ, చౌటపల్లి మొదలగు గ్రామాలలో జరిగిన ఎన్నికలను రద్దుచేసి 2 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు మళ్ళీ అక్కడ ఎన్నికలు జరుపకపోవడంను గురించి.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

హుజూరునగరు తాలూకాలోని చిలుకూరు గ్రామంలో నైజాం కాలం నాటినుండి వున్న పంచాయతీ బోర్డును 3 సంవత్సరాలనాడు రద్దుజేసి ఇంత వరకు ఎన్నికలు జరుపకుండా రికార్డు స్వాధీనం చేసుకున్న విషయాన్ని చర్చించుటకు.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

హుజూరునగరు టౌను కమిటీ అధ్యక్షుడు పట్టణ అభివృద్ధి రోడ్ల నిర్మాణం ఏమాత్రం పట్టించుకోకపోవడంను గురించి శ్రద్ధ తీసుకోని విషయాన్ని చర్చించుటకు.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

హుజూరునగరు పట్టణ మునిసిపల్ ఛైర్‌మన్‌గారు బకాయిలు పెంచుతూ టౌన్ కమిటీ ఆదాయంను రాబట్టకుండుటను గురించి.

*Mr. Speaker :* Motions moved.

*Sri Basava Manaiah :* I beg to move :

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

Non-taking action against the clerk of Jogiepet Municipality who had taken Rs. 10,000 from balance of the Municipality and he had used for his own purposes.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

Non-construction of black top roads at the Town Municipality Jogipet taluk Andole.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

Non-sanctioning of water supply scheme at Jogipet Town Committee.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

Non-sanctioning of office building at Jogipet Town Committee.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

Non-taking action on Ahmeduddin clerk of Jogipet town Municipality who had taken away 10 thousand rupees before two years.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Re. 1

Non-adoption of water supply at every Taluk Headquarters of State.

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Rs. 100

Non-starting of the water supply at Jogiepet Town Municipality.

*Mr. Speaker :* Motions moved.

*Sri Krishnamachari :* I beg to move:

To reduce the allotment of Rs. 45,100 for Local Administration by Rs. 100

టౌన్ మున్సిపాలిటీలపైనను. జిల్లా బోర్డులపైనను సక్రమమైన పర్యవేక్షణ లేనందునను, వాటినుండి పంపబడు తీర్మానములను తొందరగా పరిశీలింపనందువలనను.

*Mr. Speaker :* Motion moved.

*DEMAND No. XXXVIII - Compensation to Zamindars Rs. 4,12,000*

*Sri Basava Manaiah :* I beg to move:

To reduce the allotment of Rs. 4,12,000 for Compensation to Zamindars by Re. 1

Non-reducing the family holding.

To reduce the allotment of Rs. 4,12,000 for Compensation to Zamindars by Re. 1

Non-extending the Hyderabad Tenancy Act to Andhra State.

*Mr. Speaker :* Motions moved.

*Sri Krishnamachari :* I beg to move:

To reduce the allotment of Rs. 4,12,000 for Compensation to Zamindars by Re. 100

జమీందారులకు ఇవ్వబడు ప్రతిఫలము యొక్క ప్రభుత్వ విధానమును విమర్శించుటకు

*Mr. Speaker*: Motion moved.

*DEMAND No. XI - Capital outlay on Irrigation-29,600*

*Shri Basava Maniah:* I beg to move:

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 100

Non-implementation under supply scheme at every Taluk Headquarters.

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 100

Non-supplying of water from Nizamsagr canals to the area of Papannapet R. I. Andole Taluk, Medak District specially in Tabi.

*Mr. Speaker:* Motion moved.

*Shri B. V. Sivaiah:* I beg to move:

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 100

For failure of the Government to execute the most economic and profitable scheme of Guntur Channel scheme, while executing more costly irrigation schemes in the State.

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 100

For failure of the Government in not taking up the Seethanagaram irrigation scheme (Guntur District) in Krishna Western Delta Division, inspite of the fact that the necessity of the scheme was represented to hon'ble the Minister for Irrigation and Power on 3-8-1957.

*Mr. Speaker:* Motions moved.

*Shri S. V. K. Prasad:* I beg to move:

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 100

To discuss the failure of the Government to take necessary steps to carry out the programme of minor irrigation schemes as provided in the Second Five Year Plan during the last 2½ years.

*Mr. Speaker:* Motion moved.

*Shri S. V. K. Prasad:* I beg to move:

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 100

To discuss the delay in taking steps to get Pochampad project in the Second Five Year Plan.

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 100

To discuss the delay in taking up the execution of the Salivago project.

To reduce the allotment of Rs. 29,600 for Capital outlay on Irrigation by Rs. 110

To discuss the defective design and construction of the Kaddam Project which led to its breach to a great extent.

*Mr. Speaker*: Motions moved.

*DEMAND No. XLI - Capital outlay on Improvement of Public Health - Rs.* 91,000

*Shri Basava Maniah:* I beg to move:

To reduce the allotment of Rs. 91,000 for Capital outlay in improvement of Public Health by Rs. 100

Non-opening of Cholera and T. B. Centres at every taluk headquarter of the whole State.

*Mr. Speaker* : Motion moved.

*DEMAND No. XLIII - Capital Outlay on Industrial Development Rs.* 500

*Shri P. Sundarayya* (*Gannavaram*): I beg to move:

To reduce the allotment of Rs. 500 for Capital outlay on industrial Development by Rs. 100

Purchase of shares in Tata Locomotive and Electrical Engineering, Co.

To discuss the industrial policy of the Government in investing in concerns outside the State while the industries situated in the State are being handed over to private sector for lack of funds.

*Mr. Speaker*: Motion moved.

*Shri Vavilala Gopalakrishnayya*: I beg to move:

To reduce the allotment of Rs. 500 for Capital outlay on Industrial Development by Rs, 100

To criticise the policy of selling and purchasing of shares of the Government in Private enterprise instead of taking them over.

*Mr. Speaker :* Motion moved.

*Shri Basava Maniah :* I beg to move:

To reduce the allotment of Rs. 500 for Capital outlay on Industrial Development by Re. 1

Non-opening of Industrial Development Training Centres at every Taluk Headquarters of the whole State.

*Mr. Speaker :* Motion moved

*Shri Kasim Venkat Reddy :* I beg to move:

To reduce the allotment of Rs. 500 for Capital outlay on Industrial Development by Rs. 100

నెలూరు జిల్లా ఉదయగిరి తాలూకాలోని ప్రజలు జీవనాధారంకొరకు ఇతర ప్రాంతములకు వలసపోవుచున్నందున ప్రభుత్వము, వలస నిరోధమునకు ఏవిధమైన చర్య తీసికోనందుకుగాను.

*Mr. Speaker :* Motion moved.

*DEMAND No. XLV— Capital Outlay on Civil Works - Rs. 5, 46, 300*

*Shri Vavilala Gopalakrishnayya :* I beg to move.

To reduce the allotment of Rs. 5,46,300 for Capital outlay on Civil Works by Rs. 100

To criticise the delay in completing the works.

*Mr. Speaker*: Motion moved.

*Shri Basava Maniah*: I beg to move:

To reduce the allotment of Rs. 5,46,300 for Capital outlay on Civil Works by Re. 1

Non-constructing of roads to every R. I. circle to P. W. D. in the whole of the State.

*Mr. Speaker*: Motion moved.

*DEMAND No. XLVI Capital outlay on Electricity Schemes Rs.* 300 *Rs.* 1,01,900

*Shri K. Jaganmohan Reddy* ; I beg to move:

To reduce the allotment of Rs. 1,01,900 for Capital outlay on Electricity Schemes by Rs. 100

To know the fuller details of the Jalaput Dam e servoir spillway to be constructed.

*Mr. Speaker*: Motion moved.

*Shri Basava Maniah*: I beg to move:

To reduce the allotment of Rs. 1,01,900 for Capital outlay on Electricity Schemes by Re. 1

Non-starting of electricity at every R. I. Cricle in the whole of the State.

*Mr, Speaker*: Motion moved.

*Shri Kasim Venkatata Reddy*: I beg to move:

To reduce the allotment of Rs. 1,01,900 for capital outlay on Electricity Schemes by Rs. 100

నెల్లూరుజిల్లా, ఉదయగిరి తాలూకా బంజలూరు గ్రామమునకు కావలి నుండి మాచ్ కండ్ విద్యుచ్ఛక్తి సప్లయిచేయు ప్రతిపాదన చాలకాలమునుండి పెండింగు ఉన్నందున త్వరగా పూర్తిచేయుటకుగాను.

*Mr. Speaker*: Motion moved.

*Shri S. V. K. Prasad*: I beg to move:

To reduce the allotment of Rs. 1,01,900 for Capital outlay on Electricity Schemes by Rs. 100

To discuss the wrong rural electrification policy of the Government in Telengana by concentrating more

on street lighting in villages than on giving power for agricultural purpose.

*Mr. Speaker*: Motion moved.

*Shri B. Dharmabiksham*: I beg to move:

To reduce the allotment of Rs. 1,01,900 for capital outlay on Electricity Schemes by Rs. 100

నల్లగొండ జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరా గురించి చర్చించుటకుగాను.

*Mr. Speker*: Motion moved.

*DEMAND No. L - Loans and Advances by the State Government Rs.* 300

*Shri Vavilala Gopalakrishnayya*: I beg to move:

To reduce the allotment of Rs. 300 for Loans and Advances by the State Government by Rs. 100

To elicit fuller details of the schemes mentioned.

*Mr. Speaker*: Motion moved.

*Shri Basava Maniah*: I beg to move:

To reduce the allotment of Rs. 300 for Loans and Advances by the State Government by Re. 1

Non - consultation for selling the Hyderabad Notes and Shares.

*Mr. Speaker*: Motion moved.

Demands, వాటిపై వచ్చిన up motions అన్నీ కూడా సభవారి చర్చకు ఉన్నవి.

శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం జనరల్): "అధ్యక్షా, సాధారణ చర్చకు చాలా తక్కువ వ్యవధి ఉన్నది. నేడు మనరాష్ట్రంలో ప్రధానమైన సమస్య ఆహార సమస్య. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగి పోవడం, పనులు లేకుండా ఉండడం వల్ల నెల్లూరు పట్టణంలో నాలుగైదు వేల కుటుంబాలు రోజూ ఒక పూట అన్నంతిని రెండవ పూట పస్తులుండవలసిన పరిస్థితిలో ఉన్నారు. బాగావండే డెల్టా గ్రామంలో కూడా 4 వందల కుటుంబాలుంటే,

రెండు మూడు వందల కుటుంబాలు అదే విధంగా పస్తులుండవలసివస్తున్నది. ఈ విషయాలను శాసన సభలో చెప్పినపుడు వాటి పరిష్కారానికి ప్రయత్నం చేయక పోవడమటుండగా జవాబుకూడా సరిగా చెప్పకుండా ధరలు ఎపో పెరిగాయి, ఒకనెలలో తగ్గిపోతాయి అని అనడం విచారకరం. చవకడిపోలు కూడా అవసరం లేదు అన్నారు. పేదవారి ఉద్ధరణ కోసమే మేము ఉన్నామని చెప్పే ప్రభుత్వం కనీసం చౌకడిపోలనైనా పెట్టటానికి ముందుకు రావడంలేదు. చౌకడిపోలను పెట్టడంవల్ల నష్టంఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. కేరళ ప్రభుత్వం కంటె పేదవారి విషయం శ్రద్ధవహిస్తాము, కేరళ ప్రభుత్వంతో పోటీ పడతామని ఇదివరలో అన్నారు. కేరళలో కమ్యూనిష్టు ప్రభుత్వం అధికారం లోనికి రాగానే ప్రతి 500 కుటుంబాలకు ఒక చౌకడిపోను తెరచి శేరు 6 అణాలు చొప్పున అమ్ముతున్నారు. ఆ డిపోలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూడడానికి ప్రజల తరఫున కమిటీలను ఏర్పాటు చేసారు. కేరళ లోటు రాష్ట్రమే అయినప్పటికి తగిన బియ్యం సంపాదించటానికి అవకాశం లేకపోయి నప్పటికి, కేంద్రప్రభుత్వమును అడిగో Zone లో కొనుక్కునో, ఎదోవిధంగా, ఎన్నిచిక్కులున్నప్పటికి 18 మాసాల నుంచి చౌకడిపోలను నడుపుతూనే ఉన్నారు. 11సంవత్సరాల నుంచి కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నది. ఇక్కడ ధరలు పెరుగుతున్నాయా ? తగ్గుతున్నాయా ? ఈ విధానంచూస్తే భూస్వాముల లాభాలను రక్షించడానికే ఈ ప్రభుత్వం ఉన్నదా అనిపిస్తున్నది. నెల్లూరులో ఇటీవల సభజరుగుతుందని చెప్పక పోయినా 5, 6 వేల మంది ప్రజలు చేరి ఆహారశాఖా మంత్రిగారి సమాధానం భావ్యంగా లేదని తెలియ జేశారు.

మిస్టర్ స్పీకర్ : ఇందులో ఇంక special గా చెప్పేది లేదు. కనుక తరువాత point కు వెళ్ళండి.

శ్రీ. బి. శంకరయ్య : మరొక విషయం చెబుతాను. పంటలు పాడై పోవడంవల్ల శిస్తు రిమిషన్ ఇచ్చిన సందర్భాలలో దేవాదాయాల బోర్డువారు మాత్రం కౌలుభూములపై రిమిషెన్ ఇచ్చేదిలేదు అని సమాధానం చెప్పారు. ఐదు సంవత్సరాలనాడు పంట పాడైపోయింది. ట్రస్టీలు, ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లు రిమిషన్ ఇస్తూ కౌలు ఎగ్రిమెంటు వ్రాసారు. ఐదు సంవత్సరాల నాడు పంట పోయింది. 4 నుంచి 6 అణాలవరకైనా పంట పండితేనే కాని ఖర్చులైనా రావు. రెండు అణాలలోపల పంట మిగిలితేనే ప్రభుత్వం రిమిషన్ ఇస్తుంది. ఈ పంట ఖర్చులకు కూడా చాలదని అందరికి తెలిసినదే. శిస్తు రిమిషన్ రావడానికి ఎన్ని ఆటంకాలుంటాయో అందరికి తెలిసినదే. అటువంటి పరిస్థితు

లలో గవర్నమెంటు శిస్తు రిమిషన్ దేవాదాయల బోర్డువారు కవులు రిమిషన్ ఇవ్వడానికి ఆటంకం చెబుతున్నారు. టెనన్సీ చట్టం ఉన్నదికదా అంటే కోర్టుకు వెళ్ళు, హైకోర్టుకు వెళ్లు అంటున్నారు. ఒక ఎకరం చేసుకునే రైతు ట్రస్టీలు, డిపార్టుమెంటు ఒప్పుకున్నారు అంటే 5 సంవత్సరాలనాడు కోర్టుకు పోవలసింది, పోలేదు కాబట్టి రిమిషన్ ఇవ్వడానికి వీలులేదు అంటారు. ఇది అంతా పేదలకు సహాయంచేసే పద్ధతి అని అనుకోవలసినదేనా? ఏదోవిధంగా చెంబు తప్పేలా జప్తుచేయించి వసూలు చేయడానికి చూస్తోంది అనుకోవాలా ? అన్నింటిలో కేరళ రాష్ట్రంతో పోటీపడతామని అన్నారు. కేరళరాష్ట్రంలో భూములనుంచి ఎవరిని తొలగించవద్దు అని శాసనం చేశారు. ఇక్కడకూడా ఒక ఆర్డినెన్సు పెట్టారు. 20 ఎకరాలకు పైబడిఉన్న వారందరు లెక్కచెప్పాలి; లేకపోతే రోజుకు రు. 100 లు జరిమానా అన్నారు. దానితో ప్రతి భూస్వామి 20 ఎకరాలకుపైబడి ఉండకూడదని అనుకుని వారిపేర వీరిపేర రిజిష్టర్లు చేయించారు. పది సంవత్సరాల కాలంలో ఎన్నడూ సంపాదించనంత విపరీతంగా సంపాదించాడు ప్రతి సబ్ రిజిస్ట్రారు. ఈ రీతిగా ప్రభుత్వం ఏ చట్టమూ చేయనక్కరలేకుండానే భూసంస్కరణలు అమలులోనికి వచ్చాయి. అక్కడ కేరళలో పేదలకు నిజంగా రక్షణ ఇచ్చి కౌలురేట్లను తగ్గించారు. మాటిమాటికి భూసంస్కరణ పేరు చెబుతున్న ఈ ప్రభుత్వం కనీసం పంటపోయినప్పుడైనా రిమిషన్ ఇవ్వకుండా కోర్టుకు పోవాలనే మనస్తత్వంతో పనిచేస్తున్నది. ఎకరం భూమి సాగుచేసుకునే రైతు కోర్టుకుపోవడం ఏమిటి అనైనా ఆలోచించకుండా, రెవిన్యూ డిపార్టుమెంటు అంతా ఆలోచించి రిమిషను ఇచ్చినా, దేవాదాయాల డిపార్టుమెంటు కోర్టుకు వెళ్ళమని అంటున్నది. అంటే రెవిన్యూ డిపార్టుమెంటు సరిగా చేయలేదని అనుమానమన్నమాట. మరొక విషయం, వ్యవసాయానికి కావలసిన ఎరువుల సప్లయి సహకార సంఘాలకు ఇచ్చామని అన్నారు. జిల్లాలో ఒక కమిటీ వేసి వారికి ఇష్టమైన సొసైటీలను సెలక్టు చేయాలిట. నెల్లూరు wholesale stores అధ్యక్షుడు, తన అనుయాయులు, తనకు అనుకూలంగా ఉన్నవారికే గాని పర్మిట్ ఇవ్వడు. సొసైటీలకు ఇస్తే గ్రామాలలో పంచుకుంటారేమో అంటే దానికి వేరే కమిటీ నిర్ణయించాలిట. బాగా పనిచేసే సొసైటీలకు ఇవ్వరు. రైతులకు కావలసిన ఎరువులు ఇవ్వరు. వారి అనుయాయులకు మాత్రం ఇస్తారు. వారు బ్లాకుమార్కెటు చేస్తారు. ఎంతెంత ఏవిధంగా బ్లాకుమార్కెటు జరిగినది చెప్పగలను. భూస్వాములకు, వారి ఆశ్రితులకు పర్మిట్లు, లైసెన్సులు ఇచ్చి వారు మాత్రం లాభాలు సంపాదించుకుని తక్కిన ప్రజల సంగతి ఆలోచించకుండాపోవడం భావ్యంకాదు.

ఎన్నో సొసైటీలు register కాకుండాపోయిన పరిస్థితులు వున్నవి. దర్శి లోనే large scale society కి 10 వేలరూపాయలు వసూలుచేసి అచ్చటివారంతా కష్టపడి పనిచేస్తే, ఏమీ చెల్లించకుండా పాతసొసైటీలో వున్నడబ్బు చెల్లిస్తామనిన వారిని nominate చేస్తామని అక్కడ Bank E. C. Member గా వున్న A. C. Subbareddi గారు వ్రాశారు. దీనితో ఈసొసైటీ ఏర్పడే పరిస్థితులు లేకుండాపోయినవి. ఈవిధముగా ఎన్నోసొసైటీలను register కాకుండా చేస్తున్నారు. వారికి అనుకూలముగా వున్నవారిని ఎంత share ధనము వున్నా తీసుకొని register చేస్తున్నారు. వారికి వ్యతిరేకముగావున్నవారికి చిన్నరైతులకు share ధనము వసూలు చేసుకొన్నచోట, బోర్డులో మీకు ఒక్కరికి మాత్రమే స్థానముయిస్తామనీ, అధ్యక్షుడుగా ఉపాధ్యక్షుడుగా మేమే వుండాలనీ అంటున్నారు. ఈవిధమైన పక్షపాతపద్ధతులు మానివేసి కచ్చితమైనచర్యలు తీసుకొంటేనేతప్ప ఒక్క society కూడ బాగుపడదు. ఈపద్ధతులను మార్చుకో డానికి ప్రభుత్వము ప్రయత్నించాలి. దావరమడుగులోను, హిందూపూర్ లోను పంటలు పోయినవి. కాని ప్రభుత్వము remission ఇస్తే మేము remission ఇస్తామని ట్రస్టీలుచెప్పారు. Tenants Protection Actలో ఏమివుంది? ఆact ఏ agreement ను కాదని చెప్పడములేదు. ఆ agreements అన్నీ చెల్లాలని చెపుతున్నది. తప్పనిసరిగా రైతు కోర్టుకుపోవాలని చెప్పటములేదు. ఇవాళ ప్రశ్నల సమయములో ఈవిషయం వచ్చింది. సాగుచేసుకొంటున్న భూముల నుంచి పొమ్మనడానికి notice లు ఇస్తున్నారు. "మీరు ఇదివరకు 6, 8 రూపాయలు శిస్తుకట్టి సాగు చేసుకొంటున్నారు, Tenants Act ప్రకారం 50% చెల్లించమన్నారు, చెల్లించలేదు, యీనాము భూములనుంచి మిమ్ములను ఎందుకు తొలగించకూడదు" అని వేలసంఖ్యలో తొలగిస్తున్నారు. రైతులను భూములనుంచి తొలగించే ప్రమాదము వచ్చినపుడు త్వరగా దానిని తేల్చాలి. వారికి రక్షణ ఇచ్చేటట్లు చూడాలి. పెద్దపెద్ద ప్రాజెక్టులుకట్టి ఆహార సమస్యను తీర్చాలని ప్రయత్నము చేస్తున్నారు, 11 సంవత్సరములయినా మనకు కావలసిన ఆహారము ఎందుకు పండించుకొనలేకుండా వున్నాము. మనకు రెండు సంవత్సరముల తరువాత స్వాతంత్ర్యము సంపాదించుకొన్న చైనాదేశము వారికి కావలసిన ఆహారము పండించుకొని యితర దేశాలకు. పంపిస్తున్నారు, తుంగభద్ర రిజర్వాయరు కట్టకు కాలువలు త్రవ్వడానికి ఆలస్యము చేయుటచే పెట్టుబడికూడ రావడములేదు. దానికి తగినంత సాగు రావడములేదు, కడప-కర్నూలు కాలువకు పెద్దమొత్తము ఖర్చు పెట్టారు. దానివల్ల ఎక్కువ సాగు ఏమీ రాలేదు. నాగార్జున సాగర్ కు reservoir కట్టుతున్నారు. దాని క్రిందిభాగముగావున్న కావలి, కనుపూరు కాలువ కనుక

1 కోటి రూ. లు ఖర్చుతో త్రవ్వితే 1 లక్ష ఎకరాలు 2 సంవత్సరములలో సాగుకు వస్తుంది. దీని విషయము శ్రీ కన్వర్ సెన్ కమిటీ 15 సంవత్సరముల క్రితము ప్రభుత్వ దృష్టికి తెచ్చింది. మా జిల్లాలో 1 కోటి, 6 లక్షలు ఖర్చు పెట్టి 5 వేల ఎకరాలు సాగులోనికి తీసుకొని వచ్చారు. దానిని కాదనడము లేదు. తక్కువ డబ్బుతో, కరువు ప్రాంతాలలో ఎక్కువ ప్రాంతము సాగులోనికి వచ్చు పద్ధతులు అవలంబించ వలయును. అల్లూరువాగుకు 10 లక్షల రూపాయలతో ఒక స్కీము వేశారు. 50 వేలతో అక్కడ మురుగులేకుండా వుంటుంది. మురుగులేకుండా drainage కాలువ త్రవ్వండి, వాగుకు dam కట్టండి. తరువాత 10 లక్షల స్కీము అమలు జరుపవచ్చును. ఫలితాలు వెంటనేవచ్చు ప్రాజెక్టులను తగిన విధముగా ఆలోచించాలి. కనిగిరి రిజర్వాయిర్ క్రింద 50 వేలతో 10 వేల ఎకరాలు ఈవిధముగా చేయవచ్చు. రాయచర్లపాడు కాలువ విషయము **Chief Engineer** వద్ద వుంది. **Short notice question** వేసినప్పటికి ఇంతవరకు జవాబు రాలేదు. ఆ **question** ను మీరు **permit** చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ భూమిని సాగులోనికి తీసుకొని రావడానికి అవకాశము వుంది. అది తీసుకోవడములేదు. కోవూరు తాలూకాలో చిన్న **forest** చుట్టూ **delta area** 50 ఎకరాలు, 60 ఎకరాలుఉంది. **Forest** లేకుండా చెట్లు లేకుండా **forest department** క్రిందవుంది. దానిని **forest depertment** నుంచి తొలగించి సాగుదారులకు సాగుకు ఇస్తే వెంటనే ఎకరానికి 20, 25 బస్తాలు పండడానికి వీలువుంటుంది. ఆ చుట్టూరావున్న రైతులు దీనిని గురించి అడుగుతున్నారు. ఒక **society** ని **register** చేయాలంటే 6 నెలలు పట్టిందని నెహ్రూ చెప్పారు. ఒకడిపార్టుమెంటుకు ఇంకొకడిపార్టుమెంటుకు సంబంధములేదు. కళా వెంకటరావుగారు దానిని చూసి వచ్చారు. సంవత్సరమునుంచి వారు **reminders** ఇస్తూనేవున్నారు. ఇంతవరకు **forest department** నుంచి జవాబురాలేదు. ప్రభుత్వము యివ్వాలనుకొన్న తరువాత కలెక్టరుచూసి వ్రాసిన తరువాత **forest department** నుంచి జవాబు తెప్పించుకొనడానికి ఇన్నిసంవత్సరాలు జరగవలసిన అవసరం ఏమివుంది? పలుకుబడి గలిగినవాడుపోయి జరుగవలసిన పనులునుకూడ ఆపి పక్షపాతబుద్ధితో వ్యవహరించడము జరుగుతున్నది. ప్రభుత్వము ఇటువంటి అక్రమాలను ఆపి సక్రమముగా పనులు జరిగేటట్లు చూడాలి. ఈవిధముగా పరిపాలనసాగితే మంచి పరిస్థితులు ఏర్పడుతవా ? ప్రభుత్వం తనమనస్తత్వం మార్చుకోవాలి. ఆత్మకూరు **by-elections** వచ్చాయి. అక్కడకు ముఖ్యమంత్రి వచ్చి ఇతరులకు వోటు చేస్తే మీకేమీ లాభములేదు. మేము 200 మంది వున్నాము. మీకు పనులు కావాలన్నా మాకు వోటుఇస్తేనే జరుగుతవి అని ఉపన్యాసమివ్వడము న్యాయమా ? 200 మంది వుండవచ్చు. 250 మంది వుండవచ్చు. ప్రతిపక్షము ఇంకా చిన్న

దిగా వుండవచ్చు. కాంగ్రెసుపార్టీకి వోటుఇచ్చిన వారి పనులే జరుగవలెనని రాజ్యాంగములో వ్రాసివున్నదా ? కాంగ్రెసుప్రభుత్వము 11 సంవత్సరాలలో పేదవారికిగాని, మధ్యతరగతివారికిగాని సౌకర్యములు కలుగచేయలేదు. ఆహారసమస్య పరిష్కరించలేక పోయింది. ధరలు పెరిగిపోయినవి. పేదవారి భూములు భూస్వాములకే ఇస్తున్నారు. ప్రభుత్వముయొక్క policy సక్రమముగాలేదని మేము చెపుతున్నాము.

మిస్టర్ స్పీకర్ : అక్కడ చెపుకోండి. ఇక్కడ మమ్మల్నెందుకు బాధ పెడతారు.

శ్రీ బి. శంకరయ్య : కేరళలో దేవికొళంలో elections వచ్చినవి. ఒక్క Minister కూడ అక్కడకు పోలేదు. గెలవకుండా పోయారా? మంత్రులు పోతేనే గెలుస్తారా? ఈవిధముగా మంత్రులుపోయి ప్రచారము చేయడము న్యాయముకాదు. By-elections లో పరిపాలన సరిగావున్నదీ లేనిదీ ప్రజలు తేల్చాలి. ఇకమీదట మంత్రులు అటువంటిప్రచారము మానుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

* శ్రీ షేక్ మౌలాసాహేబ్ (ఉదయగిరి) : అధ్యక్షా, సప్లిమెంటరీ డిమాండులను బలపరచుచూ కొన్ని సూచనలు ప్రభుత్వానికి యివ్వదలచాను. ఉదయగిరి నియోజకవర్గంలో వెనిగండ్లరేంజిలో పందువగండి ప్రాజెక్టు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో నిర్మించబడింది. ఆ ప్రాజెక్టు నిర్మించ బడే టప్పుడే 'అలుగు' నిర్మాణంలో చాలా లోపాలున్నాయి. ఆ ప్రాజెక్టు క్రింద గ్రామం అపాయకరమైన స్థితిలోవుంది. "మేము ఏరోజున ఏటిలో కలిసిపోతామో, మమ్ము రక్షించండి" అని ఆ గ్రామస్థులు అర్జీకూడా పెట్టు కున్నారు. కాని దానిని పాటించిన వారెవరూ లేరు. ఆ పందువగండి ప్రాజెక్టు పూర్తి అయి చెరువులో నీరు పొలాలకు వచ్చినా, తూము leakage నిగియలేదు. నేను ఆ రోజు సభకు అధ్యక్షత వహించి దీనిని గురించి విమర్శ చేసివున్నాను. గత సంవత్సరం వర్షాల వల్ల ఆ 'అలుగు' విరిగిపోయింది. మట్టితో కట్టిన 'అలుగు' నిలువదు. ఇంతపెద్ద విలువగల ప్రాజెక్టును తక్కువ ఖర్చుతో కట్టించి ఒక లక్ష రూపాయలను మిగిలించినందున యీ ప్రమాదం వచ్చింది. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురిసినందువల్ల 50 అడుగుల లోతున ఆ 'అలుగు' కోతపడి ఆప్రాజెక్టు తిరిగి కట్టడానికి వీలవుతుందా కాదా అనే స్థితికి వచ్చింది. ఇందువల్ల నష్టంవచ్చింది కాబట్టి ఆ డబ్బును సాంకేతిక సిబ్బంది జీతాలనుండిగాని pensionలో గాని తగ్గించి వసూలుచేయడం న్యాయమని సూచిస్తున్నాను. వెనుకబడిన ప్రాంతం, మెట్టప్రాంతంలో నున్న ఆ చెరువును బాగుచేయించి అందులో

నీరుండేటట్లు చేయాలని కోరుతున్నాను. ఇంత వర్షాలు కురిసినా ఆ చెరువు గండిపడడంవల్ల ఒకచుక్క నీరుకూడ మిగులలేదు. ఆ చెరువుక్రింద సుమారు 1100 ఎకరాల ఆయకట్టువుంది. గవర్నమెంటు అనాధీనం భూమి 526 ఎకరాలుంది. ఆ చెరువుపని పూర్తి అయ్యేలోపల నోరుకలవారో, అక్కడి గ్రామాధికారులకు సంబంధించినవారో, ఆక్రమణ చేసుకుని వారిపేర వ్రాయించుకొన్నారు. అది యింతవరకు సాగులోకిరాలేదు. దానినుండి betterment tax రావాలి. శిస్తుకట్టగానే హక్కు రాదని దానిని విముక్తజాతులకు యివ్వించాలనీ అనేక సార్లు సూచించాను. మా తాలూకాలో సకాలంలో వర్షంలేనందున మెట్టపైరులు పండలేదు. ఆఖరుకు మితిమీరిన వర్షాలు కురిశాయి. మొత్తంమీద చాల నష్టం కలిగింది. ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అందుచేత బీదప్రజానీకాన్ని ఆదుకొనడానికి ఆహారధాన్యాల ధరలు నిర్ణయంచేసి ఒక జిల్లానుండి మరొక జిల్లాకు ధాన్యంపోకుండా నిషేధించాలి. లేకపోతె దోపిడులుకూడ జరుగుతాయని ప్రభుత్వానికి గుర్తుకు తెస్తున్నాను. వెలిగిండ్లరేంజికి 2–10–58 తేదినుంచి National Extension Block పెడుతూ ఉత్తరువులు జారీచేశారు. మెట్టప్రదేశములలో వుండే వారిని contribution యివ్వమంటే ఎక్కడినుంచి యిస్తారు? అందుచేత contribution కోరకుండా దానిని Community Block గా చేయమని జిల్లా ప్లానింగు కమిటీలో తీర్మానించారు. ఆ విధముగా మార్చాలని కోరుతున్నాను. తిండికి గుడ్డకులేని కూలిప్రజలున్న మెట్టతాలూకాలలో పరిశ్రమలు పెట్టాలి. ఆయా materials దొరికేచోట కూడ పరిశ్రమలు పెట్టడం సమంజసము. విమానాలు, పాత్ర సామానులు తయారుచేసే అల్యూమినంకి వినియోగపడే 'కేనైటు' ఉదయగిరి తాలూకాలో దొరుకుతుంది. కాబట్టి ఆ పరిశ్రమ నక్కడ స్థాపించాలి. అక్కడ తామ్రముకూడా లభిస్తుంది కనుక mining పరిశ్రమఏర్పాటుచేయాలనికోరుతున్నాను.అటువంటి గనులఏర్పాటువల్ల బీదప్రజానీకానికి పనిదొరికి, వారి చేతిలోకి డబ్బు వస్తుంది. పెరిగిన ధరలకు ఆహారధాన్యాలను కొనడానికి వీలవుతుంది. పంటలకూ పరిశ్రమలకూ పోటీ పెడితే ఆహారధాన్యాల ధరలు అందుబాటులో వుంటాయి. జమీందారీల రద్దు చట్టంప్రకారం ఎస్టేటు గ్రామాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నారు. అంతకు పూర్వం అనుభవిస్తున్న అడవిసౌకర్యాలకు భంగం లేకుండా మేము చేస్తామని ఒక చట్టంలో పొందుపరచిన సూత్రాలను Fort St. George Gazette లో ప్రకటించారు. జమీందారీ గ్రామాలు స్వాధీనం అవుతూండగానే ఒక ప్రక్కన రెవిన్యూవారు కంచెలన్నీ రద్దుచేసి అనాధీనం అంతా గవర్నమెంటు భూమి అని ఆక్రమణ చేసుకున్నారు. ఒక దిశకు reserve forest అని గ్రామ గర్విట్లగుండా lines కొట్టిస్తున్నారు. ఈ నిరంకుశత్వమైన పద్ధతిని, యీ విచ్ఛిన్నకరమైన

పద్ధతిని మార్చాలని మనవిచేస్తున్నాను. దీనిని ఆపాలని అనేక ఉపన్యాసాలిచ్చాను. మంత్రిగారికి వ్రాశాను. తంతికూడా పంపించాను. దేనికీ జవాబు లేదు. ఫారెస్టు మంత్రిగారిని సంప్రదించుమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రెవిన్యూ మంత్రిగారితో సంప్రదించుమని ఆయన చెప్పారు. చివరకు రెవిన్యూ మంత్రిగారు, "మేము మంత్రివర్గంలో ఆలోచించి కంచెలలో forest linesకొట్టకుండా నిలుపుదలచేయించే ఉత్తరవులు పంపించాము; ఈపాటికి వచ్చివుండాలి" అన్నారు. ఇంకా ఏమీ రాలేదు. ఉపేక్షచేస్తే ప్రజలు అనేక రకముల దోపిడీలకు గురిఅవుతారు. ఇటువంటి కష్టకాలంలో ప్రజల రక్షణ బదులు భక్షణ జరుగుతుంది. అట్లా జరుగకుండా చేయాలని కోరుతున్నాను.

*శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) : అధ్యక్షా, ఈడిమాండులనుఅన్నిటిని ఒకటిగా ప్రతిపాదించారు. కాబట్టి వాటిలో పొందుపరచిన విషయాలే మాట్లాడమనడం సమంజసముకాదు. వాటిలో పొందుపరచని విషయాలుకూడ ప్రభుత్వదృష్టికి తీసుకురావలసినవి వుంటాయి.

ఆర్థికశాఖామంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) : ఆవిషయాలు ఫిబ్రవరిలో మాట్లాడవచ్చును.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : ఫిబ్రవరిలోగా ఆచరించడానికి వీలుగా points గా అయినా చెబుతాను. మనరాష్ట్రంలో మనకు కావలసిన serums, vaccines పూర్తిగా తయారుకావడంలేదు. దానిగురించి ఒక laboratory పెట్టారు. కొంతసిబ్బందిని వేశారు. కాని యిప్పటికీ యితర రాష్ట్రాలనుంచి తెప్పించుకుంటున్నాం. అట్లాంటి అవసరంలేకుండా ఒక target date నిర్ణయించి ఆతేదీలోగా స్వయంసమృద్ధి కావాలని నియమంపెట్టుకుంటే ఎప్పటికయినా తప్పకుండా చేసుకోగలుగుతాము. ఆవిధముగా చేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను. విద్యలో వెనుకబడిన zones మూడువిభాగాలుచేసి వృత్తి విద్య కళాశాలలలో ప్రవేశం కలిగిస్తున్నారు. అది నాకు న్యాయంగా కనపడడంలేదు. వెనుకబడిన జాతులుండవచ్చు, వెనుకబడిన కుటుంబాలుండవచ్చు. విశాఖపట్టణంలో Vice-Chancellor కూతురో ప్రిన్సిపాలుగారి కొడుకోవుంటే వారు వెనుకబడిన వారెట్లాఅవుతారు? వారికి 36 లేక 40 మార్కులు వచ్చినప్పటికి ప్రవేశంయిస్తే 55 లేక 65 మార్కులు వచ్చిన పిల్లలకు ప్రవేశం దొరకకపోవడం న్యాయంకాదు. దీనిని అందరికీ న్యాయం జరిగేటట్లు వేరేవిధముగా మార్చాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: 'Backward communties' అని మార్చమంటారు. 'areas' అని వద్దు అంటారు.

శ్రీమతి పి. అమ్మన్నరాజా : పూర్తిగా agricultural holdings మీద ఆధారపడే కుటుంబములలోని వారికి అవకాశాలు కల్పించడము సముచితము. ఎంత forward communities అయినా, చదువుకున్న families అయినా, విశాఖపట్టణము రాయలసీమలలో నివసించుచున్నంత మాత్రమున వారికే అన్ని అవకాశాలు కల్పించి మిగతా వారికి లేదనడము న్యాయముకాదు. నాకు తెలిసినంత వరకు ఈ Medical Colleges లోను యింకా యితరత్రాకూడ ఆడ పిల్లలకు కొంత అన్యాయము జరిగింది. పోయిన సంవత్సరము Medical College admissions కు subjects ను ఆధారముగా చేసుకొని consider చేస్తామన్నారు. Total marks తో సంబంధములేదు అన్నారు. ఆ విధముగానే అందరూ దరఖాస్తులు పంపినారు. ఆ దరఖాస్తులు admit చేసుకున్నారుకూడ. రు. 5 లు treasury లో కట్టి నానా అవస్థలుపడి దరఖాస్తులు పంపుకున్నారు. Second class marks వస్తేనేగాని లేకపోతే దరఖాస్తులు consider చేయబడవని చెప్పినారు. ఈ విషయము ముందుగానే applicants కు తెలియజేస్తే ఇటువంటి అవస్థలు పడకుండా ఇతర రాష్ట్రాలకు పోయి వుండేవారు. అందుచేత ఏ పద్ధతి ప్రకారము selection చేయదలచుకున్నారో ప్రభుత్వము ముందుగానే తెలియపరచడము చాలా మంచిది. They should know where they stand. Treasuryలో కట్టిన 5 రూపాయలు ఇంతవరకు refund కూడ చేయలేదు.5రూపాయలు అంత గొప్ప విషయము కాకపోవచ్చును. గవర్నమెంటు చాల అన్యాయము చేస్తున్నదనే తప్పు అభిప్రాయాన్ని పసివాళ్ళకు కలిగించడము మంచిదికాదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణా ప్రాంతీయులకు చాల అన్యాయము జరుగుతున్నదని ఆందోళన చేస్తున్నారు. వారు ఆ విధముగా అంటున్నారు కాబట్టి ముఖ్యముగా తెలంగాణా ఉద్యోగుల విషయములో కొంత పాటిక దృష్టితో వ్యవహరిస్తున్నారు. అసలు తెలంగాణా ఉద్యోగులకంటె మన ఆంధ్రప్రాంతమునుండి వచ్చిన ఉద్యోగులే చాల బాధలకు గురి అవుతున్నారు. నేను ముఖ్యమంత్రిగారితో యీ విషయమునే ముచ్చటించాను. వారికి regional committee వున్నది. కాబట్టి వాళ్ళ కష్ట సుఖములు చెప్పుకొనడానికి అవకాశాలు కలుగుతున్నవి. కాని మన ఆంధ్రకు ఏ కమిటీ లేనందువల్ల మన కష్టసుఖాలు వినడానికి ఎవ్వరూ లేరు, అందుచేత మన ఆంధ్రప్రాంతమునుండి వచ్చిన ఉద్యోగస్తులు చాల frustrated గా feel అవుతున్నారు. ఇది న్యాయము కాదని ముఖ్యమంత్రిగారికి తెలియజేసినాను. Promotions విషయములో seniors

non - seniors అయిపోయినారు. అందుచేత ఈ ఉద్యోగస్థుల ప్రొమోషన్లు, నియామకము విషయములు ఒక ratio ప్రకారము decide చేస్తే ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఉద్యోగులందరకు న్యాయము చేసిన వారమవుతాము. ఇంకొక విషయ మేమంటే District Planning Committees లో ఏదైన నిర్ణయాలు చేసి ప్రభుత్వమునకు పంపితే, ప్రభుత్వము ప్లానింగుకమిటీలు recommendatory bodies అని, తప్పనిసరిగా వాటి నిర్ణయాలను అమలు జరుప నవసరము లేదని అంటున్నారు. District Planning Committees చేసిన recommendations కు కొంత విలువ అయినా యివ్వాలి. అసలు కొన్ని తాలూకాలలో Extension Blocks లేనేలేవు. శ్రీ కోదండరామయ్యగారు ఇదే విషయాన్ని చెప్పినారు. ఒక్కొక్క తాలూకాకు ఒక్కొక్క బ్లాకు వున్నది. మా తణుకు తాలూకాకు ఒక Extension Block యివ్వాలని recommendation; యివ్వలేదు. N. E. S. Block పెట్టుటవలన ప్రజలకు చాల సదుపాయములు కలుగుతవి. District Planning Committees చేసిన సలహాలను ప్రభుత్వము త్రోసిపుచ్చకుండా న్యాయంచేస్తారని ఆశిస్తున్నాను. District Planning Committees కు కొంత విలువ యివ్వాలి అని కోరుతున్నాను. M. L. A. హోదాలో ఏదైనా కమిటీ మీటింగులకు వెళ్ళినపుడు అది ఏ తరగతికి చెందిన కమిటీ అయితే ఆ నిబంధన ప్రకారము T. A. లు యిస్తున్నారు. ఉదాహరణకు M. L. A. కు 1st class లో ప్రయాణం చేయడానికి eligibility వున్నా, కమిటీగాని 2nd class అయితే 2nd class fare మాత్రమే ఇస్తున్నారు. ఇది న్యాయముకాదు. ఇప్పటి second class మునుపటి second class కాదు. Sleeping accommodation దొరుకదు. రాత్రులు ప్రయాణము చేయవలసివస్తే M. L. As. చాలా యిబ్బందులు పడవలసి వస్తున్నది. అందుచేత M. L. As. ఏ మీటింగుకు ప్రభుత్వము తరపున వెళ్లినా సరే వాళ్ళకు 1st class యివ్వాలని కోరు తున్నాను.

మూడవ విషయము ఇప్పుడు జరుగుచున్న S. S. L. C. పరీక్షా విధానము ఏమీ బాగులేదు. ఎవరో ఒక విద్యార్థి పరీక్షలో copy కొట్టుతూ వున్నాడని మొత్తం తరగతి విద్యార్థుల అందరి పరీక్షా ఫలితములను ఆపుచేయడము మంచిపనికాదు. అటువంటి తప్పుడు పనులు విద్యార్థులు చేయకుండా ప్రభుత్వము, మరియు ఉపాధ్యాయులు ముందు చర్య తీసుకోవాలిగాని విద్యార్థులు కాపీ చేశారనే prejudice తో ఆ centre లో appear అయిన విద్యార్థులందరిని debar చేయడము మంచిదికాదు. It will cause much hardship to the students as well as parents. There may be briliant students. There may be poor students. ఇటువంటి సందర్భములలో thorough

enquiry చేయించి కాపీ చేయడానికి ఎవరు బాధ్యులో అటువంటి వారినే శిక్షించాలి. ఇతర students కు వాళ్ళ తల్లి దండ్రులకు మాత్రము కష్టము కలిగించరాదు. నేను చాలాసార్లు ముఖ్యమంత్రిగారి దృష్టికి, ఇంకా రివెన్యూ, లేబర్, మినిష్టర్లదృష్టికి హరిజనులకు యిండ్లస్థలాల కేటాయింపులు విషయము తీసుకొని వచ్చాను. హరిజనులకు యిండ్ల స్థలాలు యివ్వాలని ప్రభుత్వము ఒక policy పెట్టుకున్నారు. ఆ స్థలాలు చాలా ఖరీదుగా వుండడము వల్ల యివ్వబడ లేదని కొన్ని సందర్భాలలో వింటున్నాను. కాని ఆ హరిజనులు మాత్రము చాలా బాధలు పడుతున్నారు. ఈ విషయము బాగుగా జిల్లాల వారీగా పరిశీలించి హరిజనులకు యిండ్ల స్థలాలు సౌకర్యమును కలిపించడానికి ఒక కమిటీను వేయాలని ప్రభుత్వమును కోరుతూ మీరు నాకు మాట్లాడడానికి అవకాశము ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో ముగిస్తున్నాను.

*శ్రీ కృష్ణమాచారి (సంగారెడ్డి - జనరల్): అధ్యక్షా, దేశములో ఆహార సమస్య క్లిష్టముగా వున్నప్పుడు Irrigation సమస్య చాలా ప్రాముఖ్యత వహిస్తుంది. ప్రభుత్వము ఈ విషయమును గుర్తించిందనే నేను భావిస్తాను. కాని జిల్లాలో irrigation కమిటీలు పాక్షిక దృష్టితో నిర్మాణము కాబడు తున్నవి, అందుచేత ప్రభుత్వం పాక్షిక దృష్టితో కాకుండా అన్ని పక్షాలతో కమి టీలను ఏర్పాటుచేస్తే యీ irrigation సమస్య జయప్రదము చేయడానికి అవకాశము దొరుకుతుంది. ఈ irrigation ఆహార సమస్యలు దేశ సమస్యలు. అందుచే ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని, ఈ సమస్యలను రాజకీయ పక్షపాతములో కాకుండా చాలా ఉదారస్వభావములో పరిష్కరించాలని కోరుచున్నాను. ఈ electricity సమస్య తెలంగాణాకు సంబంధించినంతవరకు సంతృప్తికరముగా లేకపోయినప్పటికిని నిరాశాజనకముగా మాత్రము కాలేదని నమ్ముతున్నాను. కాని కొన్ని చోట్లలో ప్రభుత్వము ఒక విచిత్ర వైఖరి అనుసరిస్తున్నట్లు కనుపిస్తున్నది. కొన్ని ప్రాంతాలలో ఆంధ్రరేట్లు ప్రకారము charge చేస్తూ ఆ ప్రాంతాలకు 5 లేక 6 మైళ్ళ దూరములో ప్రాంతాలకు తెలంగాణా రేట్లను charge చేస్తున్నారు. అందువల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది.

Administration of justice విషయములో కొన్ని వివరాలను చెప్ప దలచుకొన్నాను. న్యాయం సులభంగా అందరకు లభించాలని మనం భావిస్తు న్నప్పుడు ప్రతి తాలూకాలోను ఒక మునిసిఫ్ మెజిస్ట్రేటు కోర్టును ఏర్పాటు చేయాలి. కాని తెలంగాణాలో ఎన్నిసార్లు ప్రయత్నించినప్పటికి ఇప్పటివరకు ఈ మునిసిఫ్ మెజిస్ట్రేటు కోర్టులను ఏర్పాటు చేసుకోలేకపోవడం చాలా దుర

దృష్టకరమైన విషయము. అదిలాబాద్‌లో సంగారెడ్డి తాలూకాలో ఒకటి ఏర్పాటు చేయాలని అనేకసార్లు మంత్రిగారివద్దకు అనేక రికమండేషన్స్ వెళ్ళినప్పటికి ఇంతవరకు పనిజరుగలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం కల్గించుకోవాలని మనవిచేస్తున్నాను. కలెక్టర్లకు జుడిషియల్ పవర్స్ ఇవ్వబడ్డాయి. అదే సర్క్యులర్ హైకోర్టుకు కూడ పంపబడింది. కాని దానిలో చిక్కులు వున్నవి కనుక క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో మార్పు చేయవలసిన అవసరం వుంది. దానిని దృష్టిలో పెట్టుకొని బొంబాయి లెజిస్లేచర్ వారు కలెక్టరుకు గల powers నిర్వచిస్తూ కొన్ని ఎమెండ్‌మెంట్స్ చేశారు. అది చాలా అవసరమని మనవిచేస్తున్నాను.

తెలంగాణాలో second class lawyers వున్నారు. ఇదివరకు ఆంధ్రలో వున్నమాదిరిగా వీరు ఒకేజిల్లాలో ప్రాక్టీసు చేసుకోవాలి గాని వేరే జిల్లాకు పోకూడదు అనే ఆంక్ష వారిపై పెట్టబడింది. దానివల్ల అధికసంఖ్యాకులుగా వున్న 2nd class lawyers కు చాలా ఇబ్బందులు, కష్టములు కల్గుతున్నవి. దానిని కూడా ప్రభుత్వం దృష్టిలో వుంచుకోవాలి.

విద్య గురించి చాలామంది చెప్పారు. దీనిలో పర్యవేక్షణ సక్రమంగా లేదు. జిల్లా అధికారులు సక్రమంగా తమ పర్యటనలను సాగిస్తూ గ్రామాలలోని వయోజన పాఠశాలలు సక్రమంగా నడచేటట్లు చూడాలి. జాగీర్లకు సంబంధించి తెలంగాణాలో కొన్ని సర్క్యులర్స్ వున్నాయి. ఈ జాగీర్ల ఏరియాలో ఎవరు భూములను ఉపయోగించుకొంటున్నారో ఆ రైతుల పేరనే గవర్నమెంటు పట్టాలు ఇవ్వాలని సర్క్యులర్స్ వున్నాయి. కాని ఇంతవరకు అలా పట్టాలను ఇవ్వలేదు.

మెడికల్ సదుపాయాలకు సంబంధించి పట్టణాలకే ఎక్కువ మొత్తం కేటాయించబడుతున్నది. బీదలు, రోగిష్టివారు ఎక్కువగా వుండే గ్రామాలకు బడ్జెటులో తక్కువ మొత్తమును కేటాయించారు. జిల్లాలలో అధికంగా వైద్యశాలలను ఏర్పాటు చేయాలి. చాలాచోట్ల బిల్డింగులులేవు. బిల్డింగులువున్నచోట డాక్టర్లు లేరు. డాక్టర్లు బిల్డింగులు వున్నచోట మందులు సరిగాలేక వాటికొరకు 20, 30 మైళ్ళు వెళ్ళవలసి వస్తున్నది. హాస్పిటల్స్‌లో x-ray ఏర్పాట్లు లేవు. కొన్నిచోట్ల ఆపరేషన్ సామానులు లేవు. వాటన్నింటి గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

Co-operation గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. Housing societies లో అప్పులు ఇవ్వబడే లెక్కలు చూచినట్లయితే హైదరాబాదు, సికిందరాబాదులలో సగము మొత్తము ఇచ్చి మిగిలిన అన్ని జిల్లాలకు

కలిపి సగం మొత్తాన్ని ఇస్తున్నారు. కేవలం గృహనిర్మాణ మనేది ఈ హైద్రాబాద్ సికింద్రాబాద్‌లలో అవసరం కాదు. అయినా ప్రభుత్వం ఈ విధంగా ఎందుకు ప్రవర్తించిందో నాకు అర్థంకావటంలేదు. రుణాలను రాష్ట్రంలోని అన్నిప్రాంతాలవారికి, అన్ని జిల్లాలవారికి సమానంగా ఇస్తేనే న్యాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

Social Welfare Department ఎందుకు వున్నదో నాకు తెలియటంలేదు. వారి కార్యక్రమం ఏమిటో, ఎంతడబ్బును ఖర్చుచేస్తారో తెలియదు. నిర్దుష్టమైన కార్యక్రమం దానికివున్నట్లు కన్పించదు. జిల్లాలోని అఫీషియల్స్, నాన్ అఫీషియల్స్‌తోకూడిన ఒక social welfare committee ను ఏర్పాటుచేస్తే ధనం కొద్దియైనా సక్రమంగా వినియోగపడటానికి అవకాశ ముంటుందని నేను భావిస్తున్నాను.

లోకల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి జిల్లాబోర్డులలో మున్సిపాలిటీలలో పని ఆలస్యంగా జరుగుతోంది. పైకి పంపిన తీర్మానాలు కొన్ని సంవత్సరాల వరకు శాంక్షన్ అయి తిరిగిరావు. ఈలోగా వీరు మరచిపోయి మరల తీర్మానం చేసి పంపటంకూడా జరుగుతోంది.

భాష విషయం గురించి కొద్దిగా చెప్పదలచుకున్నాను. మన ఆంధ్ర భాషను అభివృద్ధి చేయాలని మనం అనుకొంటున్నాము. కాని ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయములలో తెలుగు రోజు రోజుకు తగ్గిపోతున్నది. ప్రజలకు తాము ఏమి అప్లికేషనులు ఇస్తున్నారో, అధికారులు ఏమి ఉత్తర్వులు ఇస్తున్నారో తెలియకుండా వుంటున్నది. ఇంతకుముందు గ్రామాలలోని ప్రజలకు ఉర్దు తెలిసేది. కాని ఇప్పుడు ఉర్దు పోయింది. తెలుగు లేకపోయింది. ఇంగ్లీషు రాకపోతున్నది. గ్రామాలలోనివారు కాగితాన్ని వూరంతా త్రిప్పినా చదివేవాడు వుండడు. అందుచేత కనీసం జిల్లాకార్యాలయాలలో అయినా తెలుగును వుంచుతారని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలను సమర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ వై. చెన్నయ్య (రేపల్లె) : అధ్యక్షా, ఈ సప్లిమెంటరి బడ్జెటును నేను బలపరుస్తూ కొన్ని విషయాలను మనవి చేయదలచుకున్నాను. గుంటూరు జిల్లాలో రేపల్లెతాలూకా వెనుకబడినది. అచ్చట మురుగు పారుదల సౌకర్యాలు లేక ప్రజలు బాధపడుతున్నారు. తెనాలి, గుంటూరులనుండి వచ్చే మురుగు చివరి తాలూకా అయినా మా రేపల్లెనుండి పోతుంది. మా తాలూకాలో రెండు డ్రయినేజిలు వున్నవి. ఒకటి భట్టిప్రోలు డ్రయినేజి. రెండోది రేపల్లె

ద్రయినేజి. వాటిని సరైనమార్గంలో పెట్టి సముద్రములో కలిపేటట్లు చేయాలని కోరుతున్నాను.

మాతాలూకాలో రోడ్లపరిస్థితి ఎంత అధ్వాన్నముగావుందో అధ్యక్షులైన మీకుతెలుసు. స్వామి సీతారాంగారి ఫోటో ఆవిష్కరణ సందర్భంలో మీరు భట్టిప్రోలువరకు వచ్చి train పై మావూరు వచ్చారు. అచటిమీటింగులో మీరు "train అందకపోతే ఇక్కడకు రాలేకపోయేవాడ్ని" అని కూడా చెప్పారు. గుంటూరు రేపల్లె బస్‌సర్వీస్ చాలా అధ్వాన్నముగావుంది. ప్రయాణీకులు పల్లెపాలెంలోదిగి రాత్రి అక్కడపడుండి, నానాబాధలు పడుతున్నారు. అందుచేత ప్రభుత్వం దీనిని "స్పెషల్‌కోటా"గా వేసుకొని రోడ్డునిర్మించాలని కోరుతున్నాను. రేపల్లెలోని హాస్పిటల్‌ను జిల్లాబోర్డునుండి గవర్నమెంటు హాస్పిటల్‌గా తీసికొన్నారు. అచ్చట మందులు లేవు. అచ్చట మందులను సప్లయి చేయించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

شری میر احمد علی خان (ملك پیٹهه) — جناب صدر — مین خاص طور سے زرعی ضروریات کے تعلق سے کچهه عرض کرنا چاهتا هوں۔ اس سے همارے دو مقاصد حاصل هونگے۔ ایك تو همارے کاشتکاروں کی حالت درست هوگی جو اسوقت هماری سب سے بڑی ضرورت هے۔ اور دوسرے یهه که ملك میں زیادہ غله پیدا کرنے کے لئے جو جدوجهد جاری هے اس میں مدد ملیگی۔ جهانتك زرعی سهولتیں بهم پهنچانے کا سوال هے اس میں مزید توجهه کی ضرورت هے۔ مین امید کرتا هوں که همارے محکمه زراعت کے آفیسرس اس جانب زیادہ سے زیادہ توجهه مبذول کرینگے۔ زراعت پیشه افراد کو ضروری سهولتیں بهم پهنچانے کا تعلق زیادہ تر دو محکموں سے هے ایك تو محکمه زراعت اور دوسرے محکمه آبپاشی۔ اریگیشن ڈپارٹمنٹ سے بڑی مدد مل سکتی هے بشرطیکه حالات کے لحاظ سے کام کیا جائے۔ همارے یهاں آبپاشی کے بڑے بڑے پراجکٹس بنائے جا رهے هین لیکن اسکے ساتهه هی ساتهه چهوٹے چهوٹے ذرائع آبپاشی کی بهی ضرورت محسوس کی جارهی هے۔ ملك کی معاشی اور اقتصادی ضروریات کے لئے هر قسم کی سهولتیں بهم پهنچانا اور چهوٹے ذرائع آب کی طرف توجهه دینا ضروری هے۔ بعض اضلاع میں اسکی خاص طور پر ضرورت محسوس کیجا رهی هے۔ ملك کے بعض اضلاع میں وهاں کی زمین کی خصوصیات اور زرخیزی کے لحاظ سے سهولتوں کی فراهمی کی اتنی ضرورت نهیں هے جتنی که بعض پسمانده مقامات پر هے مثلاً تلنگانه اور رائلسیما میں همیں چهوٹے ذرائع آبپاشی کی طرف خاص طور پر توجهه کرنی چاهئے۔ موازنه میں ان اغراض کیلئے کافی رقوم شریك کیجاتی هین لیکن عمل آوری نه هونے کی وجهه سے کام ملتوی رهجاتے هین۔ ان امور کی جانب آبپاشی کے عهده داروں کو

حاص طور پر جلد سے جلد توجہہ کرنی چاھئے تا کہ آبپاشی کے چھوٹے چھوٹے کام حو عدم تکمیل کی وجہہ سے ملتوی پڑے ھوئے ھین وہ مکمل کئے جاسکیں۔ ھمارے زرعی ضروریات کیا ھین انکی جانب کئی معزز ارکان نے توجہہ دلائی ھے مثلاً کاشتکاروں کیلئے وقت پر کھاد کا مہیا کرنا اور بروقت تخم کی سربراھی۔ یہہ دونوں چیزیں انہیں وقت پر میسر آنا ضروری ھے۔ کھاد اور آرٹیفیشل مینیور ملنے کی سہولتیں کاشتکاروں کو میسر نہیں ھین۔ وقت پر انکے مقام پر ان چیزوں کے پہنچانے کا انتظام ھونا چاھئے۔ یہہ ایسی چیزیں ھین کہ بعض ترقی یافتہ کاشتکار کسی طرح ان چیزوں کو حاصل کرلیتے ھین لیکن جو کاشتکار کم ترقی یافتہ ھین انہیں زراعت کے عہدہ دارون کے پاس جاکر یہہ چیزیں حاصل کرنے کی ضرورت نہ ھونی چاھئے بلکہ خود محکمہ انکی سربراھی کا مناسب انتظام کرے۔ مجھے أمید ھے کہ ھمارے محکمہ زراعت کے عہدہ دار کاشتکاروں کو اس قسم کی سہولتیں بہم پہنچائینگے۔ اور محکمہ آبپاشی چھوٹے ذرائع آب کی جانب توجہہ کریگا۔ یہہ دونوں امور ایسے ھین جن سے ھمارے کاشتکاروں کی حالت بہتر سے بہتر ھو سکتی ھے اور پیداوار میں بھی خاطر خواہ اضافہ ھو سکتا ھے جسکی آج سخت ضرورت محسوس کیجارھی ھے۔ اس میں شك نہیں کہ آندھرا پردیش چاول کی حد تك خود مکتفی علاقہ ھے تاھم اس کو زیادہ سے زیادہ آگے بڑھانا چاھئے۔ اس سے غلہ زیادہ پیدا ھوگا۔ مجھے أمید ھے کہ ان امور کی طرف جیسا کہ بہت سے معزز ارکان نے متوجہہ کیا ھے ھمارے محکمہ جات اور حکومت متوجہہ ھوگی ۔

* శ్రీమతి ఎ. కమలాదేవి : అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాండ్సుపైన నిన్నటినుంచి చర్చజరుగుతున్నది. ముఖ్యంగా ఇర్రిగేషన్ సమస్యపై ముందు చెబుతాను. దేశంలోవ్యవసాయాభివృద్ధి కావాలన్నా పంటలు ఎక్కువ పండించాలన్నా, ప్రజలకు ఇర్రిగేషన్ సౌకర్యములు ఎక్కువచేయాలి. ముఖ్యంగా భువనగిరి తాలూకాలో ఎక్కువసంఖ్యలో చెరువులు గండ్లుపడి ఉన్నాయి. రెండవ పంచవర్ష ప్రణాళికలో మూడు సంవత్సరములు అయిపోతున్నా, యింతవరకు ఆవని పూర్తిచేయలేదు. నల్లగొండ ఇర్రిగేషన్ కాన్ఫరెన్సులోకూడ ఈసమస్య వచ్చింది. ప్రభుత్వము, చెరువులగండ్లను పూడ్చేసందర్భంలో ఉన్న గట్లు (ఎత్తు) దించివేయడం జరుగుతోంది. ప్రభుత్వపాలసీ యీవిధంగా ఉండటం సరైనదికాదని చెప్పటంజరిగింది. చెరువులు ఇంతవరకు ఏలెవెల్‌లో ఉండెనో ఆలెవెల్ ఉంచుతున్నాముగాని, తగ్గించడం జరుగుటలేదని ఇంజనీర్సు చెప్పినారు. కాని గట్లను తగ్గించడం జరుగుతోంది. ఇదివరకు ఒక్కసారి చెరువునిండితే రెండుపంటలకు నీరుసరిపోయేది. కాని ఇప్పుడు కొత్తగా గండ్లుపూడ్చిన తరువాత రెండుసార్లు చెరువునిండితే ఒకపంటపండటం జరుగుతోంది. ఇది ప్రభుత్వ

పాలసీయా, లేక ఇకఎప్పుడూ చెరువులు గండ్లుపడకూడదనే ఉద్దేశంతో చేస్తున్నారా అని ఇర్రిగేషన్ కాన్ఫరెన్సులోఅడిగిన సందర్భంలో అది మాపాలసీ కాదు, చేయుటలేదని ఇంజనీర్లు చెప్పినారు. కాని ఎక్కడెక్కడ ఈవిధంగా చేశారో మేము ఉదాహరణలు చెప్పాము. ఇంతవరకు ఎక్కడైతే Lavels తగ్గించారో అక్కడ తిరిగి ప్రభుత్వం ఖర్చుపెట్టి, సర్వేమొదలైనవి చేయించుటలో ఆలస్యమవుతుంది కాబట్టి ఆగ్రామప్రజలే చేయించుకుంటారని చెప్పడం జరిగింది. ఇంజనీరు, గ్రామాలకు వెళ్ళిచూచి, ఏమీచేయలేమని చెప్పివచ్చాడని విన్నాను. ముమ్ముందు గండ్లుపడ్డచెరువులు వచ్చేటప్పుడు లెవెల్ తగ్గించకుండ పూర్వపు లెవలే ఉంచాలని చెబుతున్నాను. భువనగిరితాలూకాలో చిన్నచెరువులు తప్పితే మేజరు ఇర్రిగేషనుసోర్సెస్ లేవు. ఆతాలూకాలో ఒక్కప్రాజెక్టుకూడ లేదు. అటువంటిపరిస్థితులు దృష్టిలోపెట్టుకొని వ్యవసాయమునకు బావులకు విరివిగా ఎలెక్ట్రిసిటీ సప్లైచేయాలి. 100 గ్రామాలకు ఈసంవత్సరం పెట్టారు. ఏరోడ్డునుంచి అయితే ఎలెక్ట్రిసిటీ పోతుందో, ఆచుట్టుప్రక్కల అయిదుమైళ్ళ లోపు గ్రామాలు అన్నింటికి యివ్వాలని గవర్నమెంటు పాలసీగా పెట్టుకుంటే బావులకు ఎలెక్ట్రిసిటీతీసుకొని అధికాహారోత్పత్తి చేసేఅవకాశం ఉంటుంది. ఆవిషయం ప్రభుత్వం ఆలోచించాలి. ఇప్పుడు వ్యాపారదృక్పథంతో ప్రభుత్వ పాలసీపోతోంది. ఇంటికి ఎలెక్ట్రిసిటీతీసుకుంటేనే బావులకు ఇస్తామని అంటున్నారు. అది సరైనపాలసీకాదు. బావులకు రేటు తక్కువగాఉంటే, ఎక్కువ చేస్తేరైతులు ఒప్పుకొంటారు. కాని ఇంటికి తీసుకుంటేనే బావులకు ఇస్తామని షరతుపెట్టుట బాగుండదు. 100 గ్రామాలకు ఇచ్చినాముఅని తృప్తిపడితే సరిపోదు. ఇర్రిగేషన్ సోర్సెస్లేని ప్రాంతాలలో ఎలెక్ట్రిసిటీని విరివిగా సప్లై చేసేందుకు ప్రయత్నించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను.

హరిజనుల ఇండ్లసమస్య ఉన్నది. ఈ నెలరోజులనుంచి అసెంబ్లీలోచూస్తే ప్రతిరోజు హరిజనుల ఇండ్లస్థలములగురించి, వారికి మంచినీటి బావులను గురించి కనీసం 10 ప్రశ్నలైనా ఉంటున్నవి. ఒకరోజున ప్రశ్నలుఅన్నీ హరిజనుల ఇండ్లస్థలాలగురించే ఉన్నవి. హరిజనులు కిక్కిరిసిఉన్న గ్రామాలలో ఎన్నిఇండ్లకు భూమిని యివ్వగలిగాము? ఏఆకులతోనో గుడిసెలు వేసుకొని ఉండడానికైనా వసతులు కల్పించగలిగామా? హరిజనులు యిచ్చిన అప్లికేషన్సు అయిదారు సంవత్సరములనుంచి పెండింగులో ఉంచారు. అటో, ఇటో తేల్చలేదు. వేలకొద్ది అప్లికేషన్సు ఉన్నవి. వాటికొరకు పైరవీ చేసి చేసి, విసిగి చివరకు అసెంబ్లీలో ప్రశ్నలు వేయవలసి వచ్చింది. కొలనుపాకలో 6, 7 సంవత్సరములక్రిందట వాగువచ్చి హరిజనులఇండ్లు కొట్టుకుపోయాయి. ఇండ్లకు భూమికావాలని ఎన్నోసార్లు అడిగాము. డిస్ట్రిక్టుబోర్డునుంచి 60 ఇండ్లకు, 10, 15 వేలు

యిచ్చారు. హరిజనులు ఇండ్లుకట్టుకొనుటకు ఒకప్లాను తయారుచేసి యివ్వడం జరిగింది. స్థలాలుకొలిచి నకాచేశారు. ఆభూమిని ఒక పెద్దషాహుకారు మిల్లు కట్టుకొనుటకు ఆక్రమించుకొన్నాడు. నేను, శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రయత్నంచేసి stay యిప్పించాము. మినిస్టరుగారు stay యిచ్చి 1½ సంవత్సరము అయినది. ఆ stay అల్లాగే ఉన్నది, final order వేయలేదు. మినిస్టరు గారు stay యిచ్చిన తరువాతకూడ final order యివ్వకుండా ఉన్నారు. సంవత్సరంన్నరపైన అయినది. మినిస్టరుగారి ఆఫీసుచుట్టూ తిరిగి తిరిగి నా రెండుచెప్పులు అరిగిపోయాయి.

అక్కడ ప్రభుత్వభూమిలో హరిజనుల ఇళ్లు ఉన్నవి. ఒక షావుకారు మిల్లుకడతానని ఆ భూమిని ఆక్రమించుకొన్నాడు. అతడు ఎవరి ప్రోత్సాహం వల్ల ఆ విధంగా స్వాధీనం చేసుకొన్నాడో తెలియదు. ఆ భూమి హరిజనులకు ఇప్పించుటకు, కళా వెంకటరావుగారి దగ్గర నేను పైరవిచేయటం మొదలు పెట్టి సంవత్సరంన్నర అయింది. ఇప్పుడు ఆ కేసు తిమ్మారెడ్డిగారి దగ్గర ఉంది అంటారు. ఇక తిమ్మారెడ్డిగారి దగ్గర పైరవీ చేయటం మొదలు పెట్టాలి. యం. ఎల్. ఏ లు పైరవీ చేస్తేనే, ఒక కేసు పరిష్కారమగుటకు సంవత్సరంన్నర కాలం పడుతున్నప్పుడు, సామాన్యమైన హరిజనులు తమకు ఇళ్ళ స్థలాలు ఇప్పించమని గవర్నమెంట్‌కు అప్లికేషన్స్ పెట్టుకొంటే, వాటి పరిష్కారానికి ఇంకెన్ని సంవత్సరాలు పడుతోందో అర్థం చేసుకోవచ్చును. కాబట్టి ప్రభుత్వం దయచేసి వెంటనే గ్రామాలలో హరిజనులకు ప్రభుత్వభూములను ఇవ్వాలని కోరుతున్నాను. చాలాదూరంనుండి ప్రజలు మంత్రులకు దరఖాస్తులివ్వటానికి ఇక్కడకు వచ్చినపుడు, మంత్రులు ఇక్కడ ఉండటంలేదు. మంత్రులను కలియుటకు వచ్చిన ప్రజలు నాలుగైదు రోజులు ఇక్కడ పడి ఉండాల్సివస్తున్నది. ఎందుకంటే, మంత్రులందరూ ఇనాగ్యురేషన్స్‌కు పోతూఉంటారు. కాబట్టి ప్రభుత్వానికి నా సలహా ఏమిటంటే ; — ప్రభుత్వం ఒకరిని ఇనాగ్యురేషన్ మినిస్టర్‌గా పెడితే బాగుంటుంది. ఆ ఒక్క మినిస్టర్ ఇనాగ్యురేషన్స్ కు పోతూ ఉండవచ్చు. మిగిలిన మంత్రులు ఇక్కడ ఉండవచ్చు. కనుక ఆ విషయాన్ని ఆలోచించాలని కోరుతూ, ఇంతటితో ముగిస్తున్నాను.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండ్లను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఈనాటి గ్రామస్థుల ఇబ్బందులను ప్రభుత్వం ముఖ్యంగా దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. మేము యం. ఎల్. ఏలు అయి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, మేము మా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వెళ్ళటానికి రహదారి సౌకర్యాలు లేవు, మేము వెళ్లటానికి అవకాశం లేనటువంటి

గ్రామాలు కొన్ని ఉన్నవి. ఒక గ్రామానికి మధ్య చెరువో, వాగో ఉంటుంది. వర్షాకాలంలో విపరీతమైన వేగంతో వాగు ప్రవహిస్తూ ఉంటుంది. చెరువు నీళ్లతో నిండిఉండి, ఒక గ్రామానికీ ఒక గ్రామం సంబంధం లేకుండా ఉంటుంది. నా నియోజకవర్గంలో దాదాపు 20,30 గ్రామాలు సంవత్సరంలో రెండుమూడు నెలలు తప్ప, మిగతా కాలమంతా ఇతర ప్రాంతాలతో సంబంధంలేకుండా, పూర్తిగా కటాఫ్ అయి ఉంటాయి. నేను నా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పోదామంటే కుదరటంలేదు. ఎండకాలంలో వెడదామంటే, ఇక్కడ బడ్జెటు సెషన్ ఉంటుంది. అందుచేత ఇక్కడే ఉండటం జరుగుతుంది. వర్షాకాలంలో పోవటానికి అక్కడ మార్గం ఉండదు. అక్కడ రోడ్లు సౌకర్యాలు లేవు. అక్కడి వాగులకు వంతెనలు లేవు. రహదారి సౌకర్యాలు కలుగజేయమని హైవేస్ డిపార్టుమెంట్ వారిని అడిగితే "మాకు మెయిన్‌రోడ్లతో మాత్రమే సంబంధంఉంది ; గ్రామాలలో రోడ్లు వేయటానికి మాకు సంబంధం లేదు. ఇంకో డిపార్టుమెంటువారిని అడగండి" అంటారు. ఒక డిపార్టుమెంట్ వారిని అడిగితే, ఇంకో డిపార్టుమెంటువారిని అడగమంటారు. ఆ విధంగా కాకుండా, ప్రభుత్వం వెంటనే శ్రద్ధ తీసుకొని, అక్కడ గ్రామాలు ఇతర ప్రాంతాలతో కటాఫ్ కాకుండా చూడాలని కోరుతున్నాను. కొన్ని గ్రామాలకు మెయిన్‌రోడ్డు ఒక మైలు దూరంలోనే ఉండవచ్చు. కాని మధ్యలో ఒక చెరువో, వాగో ఉంటుంది. గ్రామాలలో కొన్ని విలేజ్ రోడ్సు వేయాలంటే, అక్కడి ప్రజలు కొంత కంట్రిబ్యూషను ఇవ్వాలని ఉంది. ఆ గ్రామాలలోని ప్రజలు కొద్ది మొత్తం కంట్రిబ్యూషను ఇస్తారు. ఒక వాగుపైన వంతెన కట్టాలంటే ఆ ఖర్చు భరించే శక్తి గ్రామస్థులకు ఉండదు. పెద్ద మొత్తాలను వారు భరించలేరు. అక్కడి ప్రజలు ఎక్కువడబ్బు కంట్రిబ్యూట్ చేయలేరనే ఉద్దేశంతో, అక్కడ రోడ్లు నిర్మింపబడకపోయేటప్పటికి, చాలా ఇబ్బందిగా ఉన్నది. వైద్య సౌకర్యాలులేని గ్రామాలు ఉన్నవి. మంత్రసానులులేని గ్రామాలున్నవి, కాబట్టి ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహించి అక్కడ రోడ్ల సౌకర్యాలు కలుగజేయుటకు పూనుకోగలరని భావిస్తున్నాను. గ్రామాలలో మార్కెటింగ్ ఫెసిలిటీస్ ఎక్కువ చేయవలసి ఉన్నది. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ గ్రామాలలో ఇంకా ఎక్కువ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. గ్రామాలలో ఎక్కువ వడ్డీకి డబ్బు ఇచ్చే ధనికులు ఉన్నారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలద్వారా ప్రజలకు సకాలంలో డబ్బు దొరకకపోవటంచేత, వారు ధనికుల దగ్గరకువెళ్ళి ఎక్కువ వడ్డీకి డబ్బుతెచ్చుకొంటున్న పరిస్థితి ఉన్నది. కాబట్టి ప్రభుత్వం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలను ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

ఈనాడు స్త్రీలుకూడ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. నా నియోజకవర్గంలోని సూరేపల్లి గ్రామంలోగల ప్రజలయొక్క ఉత్సాహాన్ని చూస్తే, నాకు ఆశ్చర్యం వేస్తుంది. ఆ గ్రామాన్ని ఒక మోడల్ విలేజ్‌గా తీసుకోవటం జరిగింది. ఆ గ్రామంలో ఉన్న స్త్రీ పురుషులలోగల ఉత్సాహాన్ని ప్రాతిపదికగా తీసుకొని, ఆ గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీసుకోవటం జరిగింది. ఆ ఊళ్ళో చిన్న మహిళామండలి ఉంది. వారు అంబర్ చర్ఖాలు కావాలని కోరారు. వెంటనే వారికి అంబర్ చర్ఖాలు వచ్చే అవకాశం లేదు. అంబర్ చర్ఖా సప్లయి విషయంలో, చాలా ప్రొసీజరల్ డిఫికల్టీస్ ఉన్నవి. చివరకు వారు సాధారణ చర్ఖాలు తెచ్చుకొని, ఒక అంబర్‌చర్ఖా తెచ్చుకొని, స్వంతంగా కృషిచేసి చక్కని నూలు తీశారు. కాని ఆనూలు అమ్మటానికి అక్కడ మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేవు. వారు ఆనూలు అలాగే అట్టే పెట్టుకొన్నారు. మహిళామండలిలోని స్త్రీలు అక్కడ జపాన్ పద్ధతిన వరిసాగు నాటారు. అంబర్‌చర్ఖాల సప్లయిలోని ప్రొసీజరల్ డిఫికల్టీని తొలగించి, వెంటనే వారికి కావలసిన అంబర్‌చర్ఖాలను సప్లయిచేసి, వారికి పని కల్పించవలసిందిగా కోరుతున్నాను. దేవీకుళం ఎలక్షన్ క్యాంపెయిన్లో మంత్రులు ప్రచారానికి పోలేదని శంకరయ్యగారు అన్నారు, అంటే వాళ్ళు మంత్రులు కాగానే ప్రజలను మర్చిపోయారన్నమాట. కాని, మేము డెమాక్రసీలో నమ్మకం ఉన్నవాళ్ళము కాబట్టి, మా మంత్రులు అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకొంటారు. వారు ప్రజల దగ్గరకు వెళ్ళి వాళ్ళ ఇబ్బందులు తెలుసుకుంటూ ఉంటారు. మొన్న అక్టోబరు రెండవ తేదీన, ఒక వారంరోజులు మంత్రులు శ్రమ అనుకోకుండా పాదయాత్ర చేశారు. మారుమూల గ్రామాలకు వెళ్ళి, ప్రజలయొక్క ఇబ్బందులు తెలుసుకొన్నారు. ఆవిధంగా ప్రజలయొక్క ఇబ్బందులు తెలుసుకొని, వాటిని నివారించుటకు ప్రయత్నం చేస్తున్నారు. మంత్రులు ఎలక్షన్స్ టైములో వెళ్ళినపుడు, ప్రజలు తమ ఇబ్బందులు మంత్రులకు తెల్పుకొనుటకు అవకాశం ఉన్నది. ఎన్నికల ప్రచారానికి మంత్రులు వెళ్ళకూడదని చెప్పటం సరైందికాదు. "మేము వేరు, ప్రజలువేరు" అని మా మంత్రులు అనుకోవటంలేదు. ఈనాడు మంత్రులు తమను కలుసుకోవటానికి ప్రజలకు అవకాశం ఇస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు చెప్పుకొనే అవకాశం కలుగ జేస్తున్నారు. దీనిని గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వం గ్రామంలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, గ్రామాలలో రహదారి సౌకర్యాలను కల్పించి, గ్రామాభివృద్ధికి ఎక్కువ కృషిచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ ఎస్. రాములు (బ్రాహ్మణతర్ల): అధ్యక్షా, గౌరవనీయ ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండ్స్‌ను బలపరుస్తూ నేను కొన్ని సూచనలు చేయదలచాను. మా శ్రీకాకుళంజిల్లా చాలా వెనుకబడ్డ ప్రాంతం అనే విషయం మీ కందరికి తెలిసినదే. అందులో మా టెక్కలిప్రాంతం జమీందార్ల పరిపాలనలో ఉండుటచే చాలా వెనుకబడి ఉంది. మాకు నీటివనర్లు ఉన్నప్పటికీ, వాటికి మరమ్మతులులేక శిధిలావస్థలో ఉండుటచే, సరిగా సేద్యం కాదు. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తక్షణమే వీటి మరమ్మత్తు చేస్తుందని ఆశించాము. కాని అనుకొన్నంతగా చేయలేదు అందువల్ల ఇప్పుడు కొన్ని నీటివనరులను గురించి ప్రభుత్వదృష్టికి తేదలచాను.

దేశపట్టి అనే దానివల్ల ఆరువందల ఎకరాలు సాగుచేయడానికి అవకాశం ఉంది. దానిమీద ఒక తొంటికాయ డాము అయినా కట్టాలని 1955 వ సంవత్సరంలో **Chief Engineer** శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారు చెప్పారు. దానికి **estimates** తయారయినా ఇంతవరకు ఎట్టి చర్యా తీసుకోలేదు. అదేవిధంగా తేగులపాడుగడ్డమీద ఒక డాము కట్టడానికి రూ. 1,50,000 లకు అంచనాలు తయారు చేశారు కాని, ఇంతవరకు ఎట్టి ఏర్పాటు చేయలేదు. తాడివాడ అనే "ఛానెల్" మీదకూడా రు. 35 వేలకు అంచనాలు తయారయినా ఇంతవరకు ఎట్టిచర్య తీసుకోలేదు. ప్రతి సంవత్సరం వీటికి వరదలు రావడం, గండ్లుపడటం వల్ల; వాటి మరమ్మతుకు రు. 4.5 వేలు ఖర్చవుతోంది. కాబట్టి వీటి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. 1949 వ సంవత్సరంలో దిట్టపాడు గ్రామంలో క్షీరసాగరం చెరువుకు గండ్లుపడ్డాయి. మనం మద్రాసు రాష్ట్రంలో ఉండగా 1951 లో **Food Production Department** వారు రూ. 35 వేలకు **estimates** తయారు చేశారు. ఇంతవరకూ ఒక్క కానీకూడా ఖర్చు చేయబడలేదు. ప్రతి సంవత్సరము పంటలుపోయి గ్రామస్తులు మొరపెట్టుకొంటున్నా యింతవరకు దర్యాప్తుకూడా చేయలేదు. మొన్న గౌరవనీయ ఇరిగేషన్ మంత్రిగారు మా జిల్లాలో పర్యటించినసందర్భంలో పలాసా బహిరంగ సభలో రైతుల మొర విని తప్పనిసరిగా క్షీరసాగరం, అరిసాగరం చెరువులను మరమ్మతు చేయించి తీరుతామని వాగ్దానం చేశారు. రైతులు ఎంతో ఆనంద పడ్డారు. కాని ఇంతవరకూ **estimates, Special Investigation Department** వారి వద్దే ఉన్నాయి. వారిని విచారిస్తే, ఇంతవరకు **sanction** కాలేదు, మేము ఏమీ చేయలేమని చెప్పారు. కాబట్టి దీని విషయంలో తగు చర్యలు వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.

వంశధారను గురించి ఒక పెద్ద చరిత్ర ఉంది. 105 సంవత్సరాలక్రితం ఈ ప్రాజెక్టుకు నామకరణం జరిగింది. తరాలు గడుస్తున్నాయి.

కాని దీనిని సింగిడి, మదనాపురం, గొట్ట, గుడారి అనే ప్రదేశాలలో ఎక్కడ కట్టాలనేది ఇంతవరకు నిర్ణయం కాలేదు దీనినిగురించి ఇంతవరకు ఖర్చు చేసిన డబ్బుతో ఒక medium project కట్టుకొన్నట్లయితే పని జరిగేదనిపిస్తోంది ఇంతవరకు ప్రభుత్వం ఏమీచేయలేదనను. ఇచ్చాపురం, సాలూరు, సోంపేటలలో ఒక్కొక్క medium project కు తలపెట్టారు. మొత్తం జిల్లాకు ఇవి ఉపయోగ పడవు. కాబట్టి ఒరిస్సాప్రభుత్వంతో సంప్రదించి త్వరలో గుడారివద్ద వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలని కోరుతున్నాను.

మహేంద్రతనయమీద చాపరవద్ద ఆనకట్టకడితే, టెక్కలి, పాతపట్టణం తాలూకాలలో వెయ్యిఎకరాలకు నీరు supply అవుతుంది. కాబట్టి దానిని కట్టించవలసిందిగా అక్కడిప్రజలు, M. L. A. లు రెవిన్యూమంత్రిగారికి మెమొరాండం సమర్పించుకొన్నారు. వంశధారప్రాజెక్టు వచ్చేలోగా దీనివల్ల కొన్ని ప్రాంతాలకు నీరు supply అవుతుంది. దీనికి పెద్దఖర్చుకూడా కాదు. రూ. 30 లక్షలతో ఇది నిర్మాణంఅవుతుందని ఇంజనీర్లు చెబుతున్నారు. కాబట్టి త్వరితంగా విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నాను. మా వెనుకబడిన జిల్లాకు అతివృష్టో, అనావృష్టో వస్తే మా చెరువులైనా బాగుపడతాయనే ఆశ ఇప్పుడు కలుగుతోంది. గతసంవత్సరం అనావృష్టివల్ల రు 5 లక్షలు sanction చేయగా కొన్ని చెరువులు బాగుపడ్డాయి. ఈసంవత్సరం అతివృష్టివల్ల ప్రభుత్వంవారిదృష్టి ఆజిల్లావైనపడి మరికొన్నిలక్షలు Sanction చేసినారు. దీనివల్ల మరికొన్ని చెరువులు బాగుపడతాయి. వరుసగా 4, 5 సంవత్సరాలు ఈవిధంగా జరిగితే మాపంటలుపోయి చాలాఇబ్బంది పడతాము. కనీసం అన్నీ అమ్ముకొన్నా మా చెరువులైనా బాగుపడతాయేమోననే ఆశ కలుగుతోంది.అతివృష్టి,అనావృష్టులు లేనప్పుడు మామూలు పరిస్థితులలో ఈవిధంగా మాకు సొమ్ము sanction చేయాలని కోరుతున్నాను. మాజిల్లాలోని కొన్ని drought affected areas లో Board Member గారు పర్యటించినప్పుడు Minor Irrigation tanks యొక్క repairs ఆ ఆయకట్టుదార్లకే ఇస్తే పని బాగాజరుగుతుందని భావించి,ఆవిధంగా చేశారు. కాని అక్కడవుండే department వారు, ఆయకట్టుదార్లకు ఈవిధంగా పనులుఇస్తే, తమకు నష్టంకలుగుతుందనే ఉద్దేశంతో ఇకముందు ఆయకట్టదార్లు ముందుకు రాకుండాచేయడంకోసం, వారిపనులు పూర్తిచేసినా Bills pay చేయకుండా నానాఇబ్బందులు పెడుతున్నారు. అందువల్ల ఇప్పుడు ఆయకట్టుదార్లు పనులుచేయడానికి రమ్మంటే నిరాకరిస్తున్నారు. కంట్రాక్టర్లు చేసినపనికి ముందు Bills pay చేసి, ఆయకట్టుదార్లకు ఎందుకు pay చేయలేదో ప్రభుత్వం వెంటనే విచారణచేసి, పనులు త్వరగా జరిగేపర్పాటు చేయాలని కోరుతున్నాను.

Local Development Works కొన్ని ప్రభుత్వంవారు ఏర్పాటు చేశారు ప్రజలు ముందుకువచ్చి కొన్ని పనులుకూడా చేశారు. మాప్రాంతం పలాసాలో ఆసుపత్రివుంది. అక్కడ Maternity Welfare Centre లేదనే తలంపుతో 1956 వ సంవత్సరంలో 20 వేలు ఖర్చుచేసి ఒకభవనం కట్టారు. భవనం తయారయి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు సిబ్బందినికాని, పరికరాలుకాని జిల్లాబోర్డు సప్లయిచేయలేదు. కాబట్టి ప్రభుత్వం తగుశ్రద్ధ తీసుకొని సత్వరఫలితాలు కలిగేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను.

Education విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. అనకాపల్లిస్కూలులో 60 మంది విద్యార్థులను మొదట S. S. L. C.క్లాసుకు promote చేసి, తరువాత, V form కు revert చేశారు. దీనివిషయం D. E. O. గారు విచారణచేసి మొన్న నవంబరులో మళ్ళీ S. S. L. C. క్లాసుకు promote చేశారు. ఈరకంగా జరిగినవారు ఏ విధంగా పరీక్షలలో ఉత్తీర్ణులవుతారు? ఈవిధమైనవి జరక్కుండా చూడాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి. ధర్మభిక్షం : అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాండ్ల సందర్భంలో నేను ఆరోగ్యశాఖను గురించి మాట్లాడదలచి, ముఖ్యంగా కొన్ని విషయాలను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచినాను. కలరా, మశూచికము లాంటి అంటువ్యాధులు తెలంగాణాలో తీవ్రంగా వ్యాపిస్తున్నాయి ఎంతో మంది దానికి గురి అయి చనిపోతున్నారు. ఎన్నోసార్లు ఈ విషయమై ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడమేగాక, అసెంబ్లీ ద్వారాకూడ మేము మనవి చేశాము. కాని ప్రభుత్వం ఏమీ చర్య తీసుకున్నట్లు కనుపించడంలేదు. అంటే ఈ అంటువ్యాధి, చావుల విషయమై ప్రభుత్వం అంత పట్టించుకున్నట్లు కనపడడంలేదు. మొన్న ప్రశ్నల సందర్భంలో యిచ్చిన లెక్కలనుబట్టి చూస్తే, తెలంగాణాలో 1957 వ సంవత్సరంలో 11 వందల 78 మంది ఈ జబ్బుకు గురి అయితే 479 మంది చనిపోయినట్లు, అదేవిధంగా ఆంధ్రలో ఏడు వేల మంది గురి అయినట్లు, మూడువేలమంది చనిపోయినట్లు వెల్లడించారు, నల్లగొండ జిల్లాలో 194 మందికి కలరావస్తే 64 గురు చనిపోయినట్లు చెప్పారు. ఆవిధంగానే, మశూచికం గురించికూడ లెక్కలు యిచ్చారు. మశూచికము తెలంగాణాలో 774 మందికి వస్తే 342 మంది చనిపోయినట్లు, ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద మూడువేలమందికివస్తే వెయ్యిమంది చనిపోయినట్లు, నల్లగొండ జిల్లాలో 27 మందికివస్తే 7 గురు చనిపోయినట్లు లెక్కలు యిచ్చారు. ఈ లెక్కలను చూచినట్లయితే ఆఫీసర్లు గ్రామాలకు వెళ్ళిచూడక, ఆఫీసులో కుర్చీలో కూర్చొని తయారు చేసినట్లు కనపడుతున్నాయి. ఎందుచేతనంటే 10-8-58 వ తేదీన ముఖ్యమంత్రిగారికి, మా నల్లగొండజిల్లా శాసన సభ్యులంతా కలసి, ఒక మెమో

రాండం యిచ్చాము. సుమారు 30 గ్రామాలలో 210 మంది చనిపోయినట్లు 5, 6 వందలమంది, వరకు దానికి గురి అయినట్లు అందులో చెప్పాము. మేము గ్రామాలు తిరిగి ఆ లెక్కలను సేకరించాము. మొన్న మంత్రిగారు ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ 54 గ్రామాలలో 795 మందికి కలరా attack అయినట్లుగా చెప్పారు ఈ జబ్బులు రాకుండా ప్రివెంటవ్‌గా ప్రభుత్వం ఏచర్యలు తీసు కొంటున్నది ? అసలు జిల్లాలలో రోడ్ల సౌకర్యాలులేవు. చాలా దూర ప్రదేశాల నుంచి హాస్పటల్సుకు రావలసి వస్తున్నది. తాలూకా ఆసుపత్రులలో మందులు కూడ సరిగా ఉండడంలేదు. ఈ మధ్యన ఎక్కువగా పిల్లలు డీసెంట్రీకి గురి అయి చనిపోతున్నారు. మిరియాలగూడెం, హుజూరునగర్ తాలూకాలలో అడవి ప్రాంతాలలో చాలమంది పిల్లలు చనిపోవడం జరిగింది. అందుచేత ప్రభుత్వం నిర్లక్ష్యంచేయక వెంటనే తగుచర్యలు తీసుకోవాలి. లేకపోతే ఆ చావులసంఖ్యను అరికట్టడం చాలప్రమాదకరము. ఈసందర్భంలో ఒక సూచన చేయదలచాను. మా జిల్లాలో మొబైల్ హెల్తుసెంటరు వేన్ ఒకటి ఉన్నది. దీనిని చవిటిపుప్పల్‌లో పెట్టారు. సూర్యాపేటలో కూడ రెండవ పంచవర్షప్రణాళిక కాలంలో పెడతామన్నారు. ఇంతవరకు ఏమీరాలేదు. అందుచేత ఈ మొబైల్ వాన్సు, తగినంతమంది, సిబ్బందితో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ సందర్భంలోనే ఇంకో విషయంకూడ మంత్రి గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను మేము మెమోరాండం యిచ్చిన అయిదు రోజులవరకు డాక్టర్లు గ్రామాలకు రానేలేదు. ఈ మొబైల్ సిబ్బంది అంతా సిటీకి పోయి అక్కడ కూర్చొం టున్నారు. పైగా ఆ వేన్‌ను ఆఫీసర్లు ఉపయోగించుకోవడం జరుగుతున్నది. అందుచేత ఈ విషయాలన్నింటిని మంత్రిగారు దృష్టియందుంచుకొని తగిన చర్యలు తీసికొంటారని కోరుతున్నాను.

ఇక ప్రాజక్టులగురించి కొన్ని విషయాలు చెప్పదలచాను. వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం, నల్లగొండ జిల్లా పేరుమీద నాలుగు మీడియంసైజు ప్రాజక్టులను మంజూరు చేసినది. అవి హరిదేవరపల్లి, పగిడిమర్రు, అహల్యా, పాలేరు ప్రాజక్టులు. ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటిని తీసుకోలేదు. ఈ రెండవ ప్రణాళికలోనే తీసుకోవాలని హైద్రాబాదు ప్రభుత్వం నిశ్చయించింది. కాని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, నాగార్జున సాగరం మేజరు ప్రాజక్టుగాను, మైనరుప్రాజక్టుగా పాలేరును తీసుకొని మిగితావి తీసుకోలేదు. ఈ పాలేరు ప్రాజక్టు సర్వే అయి మూడు సంవత్సరాలు అయినప్పటికి మొన్న మొన్ననే తీసుకోవడం జరిగినది. ఈ ప్రాజక్టు క్రింద కొన్ని భూములు మునిగి పోతాయని కొంతమంది ఆందోళన చేస్తున్నట్లుగా మొన్న నల్లగొండ జిల్లా ఇరిగేషన్ కాన్ఫరెన్సులో, శ్రీ జె. వి. నరసింగరావుగారు వెల్లడించారు. ఈ

ప్రాజక్టును కూడ వారి ఆందోళనతో మాని వేయ వచ్చునన్నధ్వని శ్రీ నర సింగరావుగారి ఉపన్యాసంలో వెల్లడి అయినది. ఎప్పుడో మూడు సంవత్సరాల క్రిందటే సర్వే అయిన పాలేరును మాని వేయడం న్యాయంకాదని మనవి చేస్తున్నాను. ఈ పాలేరుతో పాటు మిగతా వాటిని కూడ తీసుకోవాలి. వేల్లేరు చెరువు, దేవరకొండ ప్రాంతంలో ఉన్నది. దానిని కూడ take up చేయాలని సూచిస్తున్నాను.

*శ్రీ మహమ్మద్ రహంతుల్లా షేక్ (కడప): అధ్యక్షా, ఈ సప్లిమెంటరీ డిమాండ్లను బలపరుస్తూ ప్రభుత్వంవారికి కొన్ని సలహాలు చెప్పదలచాను. అన్ని డిమాండ్లను కలిపే, పెట్టడం జరిగింది కాబట్టి నేను 2, 3 డిమాండ్లపై మాత్రమే మాట్లాడదలచాను. మొట్టమొదట ఎలక్ట్రిసిటీ పనులు చాలా చురుకుగా జరిగినవి. కాని యిప్పుడు అంత ఉత్సాహవంతంగా జరగడం లేదని మాత్రం చెప్పకతప్పదు. ఎందుచేతనంటే కర్నూలులో ఉండినప్పుడే, కడప- గంజిగుంట్ల అనే ఒక స్కీమును శాంక్షన్ చేశారు. ఆ స్కీమును ఇంతవరకు అమలు జరుప లేదని చెప్పవలసి వచ్చినప్పుడు చాలా కష్టంగా ఉంటున్నది. మూడేండ్ల కాలంలో ఒక స్కీమును అమలు జరుపలేకపోయారా అని మంత్రిగారిని అడుగు తున్నాను. ఈ మధ్యనే మంత్రిగారు, మూడేండ్లకాలం అయినతరువాత డబ్బు లేదని సమాధానం యిచ్చినారు. దాని ఎస్టిమేట్లు అన్ని పూర్తి అయినవికూడ. అది మెట్టప్రదేశము. ఆ స్కీమును అమలు పరచినట్లయితే కనీసము 100, 200 చిన్నచిన్న గ్రామాలకు, నీటిపారుదల అయ్యే అవకాశం ఉన్నది. అక్కడ రైతులు చాలా యిబ్బంది పడుతున్నారు. దానిని త్వరగా అమలు పరుస్తారని ఆశిస్తున్నాను. మొదటి ప్లాను రెండవ ప్లాను అని అంటున్నారు. ఎన్ని ప్లానులు అమలు జరిపినాకూడ, నీటిపారుదలలేనటువంటి కొన్ని ప్రదేశాలు ఉన్నవి. అటువంటిప్రదేశాలకు ఎలక్ట్రిసిటీసప్లైకి మొట్టమొదట ప్రయారిటియిచ్చినట్లయితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. దాని విషయమై ప్రభుత్వము తగు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ప్రతి నియోజకవర్గంలోను కూడ ఏదో కొంత పని జరగాలి. ఎలక్ట్రిసిటీ స్కీమో, లేక ఏ బ్లాకో ఏదో ఒకటి ఏర్పడాలి. కొన్ని నియోజకవర్గాలలో పనులు జరుగుతున్నాయి. నా నియోజకవర్గంలో ఏమీపని జరగలేదు. ప్రజలకు మేముకూడ సమాధానం చెప్పుకోవాలి. ప్రజలు ఆ నియో జక వర్గంలో పని జరిగింది. మా నియోజకవర్గంలో ఏమీపని జరగలేదు అంటారు వారికి ఈ కష్టాలు ఏమి తెలియవు. అందుచేత ప్రతి నియోజకవర్గంలో కూడ అంతో, యింతో పని జరగాలి.

ప్రతినియోజకవర్గంలోను ఒకపని చేసినామని చెపితే ప్రజలకు సంతో షంగా ఉంటుంది. అక్కడ ఉండే శాసనసభ్యులు ప్రజలకు జవాబు చెప్పడానికి

కూడా బాగాఉంటుంది రాయలసీమ వెనుకబడిన ప్రాంతమైతే అందులో కడపజిల్లా చాలా వెనుకబడిన జిల్లా. కడప నియోజకవర్గంలో వల్లూరుఫిర్కా అని ఉన్నది. రాయలసీమలో 1.6% వచ్చినా ఇరిగేషన్ పనులు చేయాలని ప్రభుత్వంవారు అనుకుంటున్నారు. అక్కడ తప్పెట చెరువుక్రింద 12% వస్తుందని చెప్పినా ఆపని జరుగకుండా రెండుమూడు సంవత్సరాలనుంచి అట్లాగే ఉన్నది. ఎస్టిమేటు అవుతున్నది అని పైకి క్రిందకు కాగితం తిరగడమే కాని ఇంతవరకు ఎలాంటి శాంక్షన్ లేనందున పని మొదలుపెట్టలేదు. భూమి బీడుగాఉన్నది. ఖాజీపేట దగ్గర నల్లకాలువ స్కీము ఉన్నది. 10, 15 సంవత్సరాలనుంచి నష్టపోతున్నారు. 20 వేల రూపాయల స్కీము ఇది. 15%. 16% వరకు రెమ్యునరేషన వస్తుందని చెబుతున్నారు. ఇటువంటి చిన్న పనులనుచేస్తే రైతులకు కష్టం ఉండదు. అధికాహారోత్పత్తికి తోడుపడినట్లు ఉంటుంది. ప్లానింగ్ రోడ్లు కొన్ని వేస్తున్నారు. ఏదోవిధంగా ముందు వేస్తున్నారు. తరువాత ఆ రోడ్ల విషయమై సరియైన సూపర్ విజన్ లేనందు వల్ల చాలా అధ్వాన్నంగా తయారవుతున్నాయి. అక్కడ ఉండే శాసన సభ్యులతో ఒక కమిటీనివేసి ఆరోడ్ల విషయం చూడకపోయినట్లయితే రోడ్లు వేయకపూర్వంకంటె ఎక్కువ కష్టంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం, విశాఖపట్టణంజిల్లా సభ్యులకు వరదలనుగురించి మాట్లాడడానికి వ్యవధి ఇచ్చారు. పంట నష్టపోయినవారికి అక్కడ రెమిషన్ ఇచ్చారు. కడప జిల్లాకు సంబంధించి దినపత్రికలలో రాలేదు. ప్రభుత్వం ఉత్తరువులు చేసినారో లేదో తెలియదు. అటువంటివిలేకుండా ఉండినట్లయితే బకాయిబాకీలు వసూలు వాయిదా వేయాలని శిస్తురెమిషన్ ఇవ్వాలని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : అధ్యక్షా, ప్రభుత్వం వారు ప్రస్తుతం అనేక రకాలైన ముఖ్య కార్యక్రమాలను ప్రజలముందు ఉంచుతున్నామని అవన్నీ అమలుచేయగలిగే అవకాశం తీసుకొనడానికే ఈరోజున సప్లిమెంటరీ బడ్జెటు అవసరమైనదని చెబుతున్నారు. ఈ సందర్భంలో ఒక్క విషయం మనవి చేయవలసియున్నది. ఇదివరకు బడ్జెటులో మంజూరుచేసిన మొత్తం ఏమైనా ప్రభుత్వం ఖర్చు చేశారో? చేస్తే ఏమేరకు ఖర్చు చేశారు?అనే విషయంపై మనముందు ఏమీలేదు. మాకు తెలిసినంతవరకు, చాలావరకు మొత్తాలు మిగిలి పోతున్నాయి. కొన్నిచోట్ల అదనంగా ఖర్చు అవుతున్నది. కొన్నిచోట్ల excess ఖర్చు, కొన్నిచోట్ల savings ఉంటున్నది. veterinary grants క్రింద గ్రాంటు XXII లో Supply of 12 jeeps to the Veterinary Officers in Andhra అని అందుకై రు. 100 లు కేటాయించినారు. వెటర్నరీ ఉద్యోగులకు 12 జీపులను ఇవ్వడమనేది ముఖ్యమైన విషయం. దీనికై సప్లిమెంటరీ గ్రాంటు అవసర

మైనది. అంటే emargent అయిన విషయాలనే కాకుండా మరికొన్ని ఇతర విషయాలనుకూడా ఇందులో చేర్చారని ఈ ఒక ఉదాహరణ తెలియజేస్తున్నది. సాంప్రదాయం ప్రకారం శాసనసభకు వ్యయాన్ని control చేయడం, determine చేయడంవంటి అవకాశాలుండాలి. ఆ అవకాశాలు లేకుండా ఇష్టంవచ్చిన రీతిగా పద్దులను ప్రవేశపెట్టడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి కావలసిన డబ్బును రూపాయి, అణా, పైసలలో చూపించడం మాత్రమే అవుతుంది. అదే బడ్జెటు. ప్రభుత్వానికి ఒక ప్రణాళిక ఉన్నది. కాబట్టి ఐదు సంవత్సరాలకు ప్రణాళిక వేయలేకపోయినా ఒక సంవత్సరానికి కావలసిన మొత్తాన్ని అయినా ఊహించకలగాలి. ఒకసంవత్సరమైనా ప్రభుత్వం ముందుకు చూడలేకపోతే దానిపై ఆశపెట్టుకోవడంకూడా నిష్ప్రయోజనమే అవుతుంది. భూసంస్కరణలను ప్రవేశపెడతారని చాలామంది ఆశిస్తూవచ్చారు. నేనుకూడా ఆశిస్తూవచ్చాను. నిజానికి ప్రభుత్వపెద్దలను కొంతమందినిచూస్తుంటే భూసంస్కరణలు వారిజేబులోనే ఉన్నాయేమో అనిపించింది. ఏ నిముషాన బైటపడేస్తారో అనిపించింది, ఈరోజున బైటవేస్తున్నారు; లోపలవేస్తున్నారు. చావుబ్రతుకుల మధ్యనున్న భూసంస్కరణలను ఈరోజున పరిశీలనచేయవలసిన పరిస్థితిఏర్పడింది. ఇటువంటి దుస్థితిలోనున్న భూసంస్కరణలనుచూచి నిట్టూర్పువిడువని మనిషి, ఒక కన్నీటిబొట్టుఅయినా కార్చనిమనిషి, లేడనేచెప్పాలి! ఒకప్పుడు మనతో చెప్పారు శాసన సభలో, ప్లానింగు కమిషన్ ఆమోదం పొందాము, భూసంస్కరణలను ప్రవేశపెడతామని, ఈరోజున చెప్పబోతున్నారు కాంగ్రెసు కమిటీ ఏదో చేయబోతున్నారు — కాబట్టి fullstop పెట్టబోతున్నామని ఇది fullstop అవుతుందో కామా అవుతుందో తెలియదు. ఏమైనా ఈరోజున ఉన్న సెమికోలన్ ప్రభుత్వానికి సరియైన పాలసీలేదు అన్నఆరోపణను ధృవపరుస్తున్నది. ఒకప్పుడు ప్రభుత్వానికి సరియైన సిద్ధాంతం లేదని చెబితే ఖండిస్తూ వచ్చారు స్పష్టమైన సిద్ధాంతం ఉన్నది అనేవారు. ఈ రోజున ఉన్న సిద్ధాంతం ఏమిటి? భూసంస్కరణలపట్ల ప్రభుత్వానికి ఉన్న దృక్పథం ఏమిటి? ఇకనైనా జాగుచేయకుండా మరుక్షణంలో భూసంస్కరణలను పెట్టి అమలుచేయాలని నేను కోరుతున్నాను. ఎన్. జి. వో ల గురించి రెండు విషయాలు మనవిచేస్తున్నాను. వీరిజీతాలు హెచ్చిస్తే పన్నులు ప్రజలమీద పడుతాయనే ప్రసక్తి వచ్చింది. ముఖ్యమంత్రిగారు ప్రకటనకూడా చేసి ఉన్నారు. ఎన్. జి. ఓల జీతాలు పెంచాలంటే ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉంది కనుక ప్రజలదగ్గరకు పన్నులకోసం పోవాలని అన్నారు. నిజంగా అవసరమైతే ప్రజలదగ్గరకు వెళ్ళవలసే ఉంటుంది. అందునిమిత్తమై పన్నులు వేసినా ప్రభుత్వం మొత్తంగా బాధ్యత వహించవలసి ఉంటుంది. కాని ఒక్క ఎన్. జి. వోల జీతాలకోసమని

బాధ్యత తీసుకోవలసినపనిలేదు. మంత్రుల ఇంటి ఖర్చులకు, ఏవో allowances కావాలని బిల్లు ప్రవేశపెట్టారు. రేపు శాసనసభ్యుల జీతాలను పెంచాలనే ఆలోచన చేస్తున్నారు. వాటికోసమే ప్రజలవద్దరకు పన్నులకోసం వెళ్ళబోతున్నామని ప్రచారం చేయబోతున్నారా అని అడుగుతున్నాను. ఎన్. జి. ఓలను మాత్రం ప్రజలకు expose చేసి ఉంచుతున్నాము. పన్నులభారం ఇప్పుడే ఎక్కువగా ఉన్నది; ఇంకా ఎక్కువగాపడితే ఎన్. జి. ఓలే కారణమని అనుకుంటారు అనే అభిప్రాయంతో ప్రజలకు ప్రభుత్వోద్యోగులకు మధ్య వైరుధ్యం పెంచే విధానం దూరదృష్టి ఉన్న విధానంకాదు; సరియైనవిధానంకాదు. ఇంతకీ ఏమిజరుగుతుందో కూడా తెలియదు. దీనిని గురించీ ఒకాయన జ్యోతిషం చెప్పాడు. అదే నేను నిజం అనుకుంటున్నాను. ఇది అంతా ఒక zero formula, ఒక cipher programme అన్నారు. ఏమైనా ఇప్పుడే ఎందుకు తొందరపడాలి, ఆ జ్యోతిషం సంగతి తరువాత చూచుకుందాము. బ్రహ్మానందరెడ్డిగారు ఆర్థిక మంత్రి; వారి చేతులో ఉన్న విషయం. ఎకానమీ కమిటీ పని ప్రారంభం చేసింది. ఏమి అమలు జరిగిందో—

**Sri S. Ranganadha Mudaliar* (*Ramakrishnarajupet*): While making his speech, the hon. member has refered to 'zero' and 'cipher.' What is the difference between these two?

*Sri B. Sriramamurty*: That is a formula, and this is a programme. This is theory and that is practice. Both are same.

వారు ఏమిచేస్తున్నదీ మాకు తెలియదు. బ్రహ్మానందరెడ్డిగారు బ్రహ్మాండమైన బ్రహ్మాస్త్రాన్ని పిచుకమీద ఉపయోగించినట్లుగా ఈ lower division గుమాస్తాలమీద ప్రయోగిస్తున్నారు. Economy Committee తాలూకు నిజ స్వరూపము ఎవ్వరికీ తెలియదు. నిజముగా economy ఎక్కడవుండాలి. ఈ నాడు ప్రాజెక్టులు అమలుచేస్తున్నారు. అందులో విపరీతమైన wastage, corruption వుంది. ఎక్కడయినా cement కావాలంటే నాగార్జునసాగరుకు పొండి అంటారు. ఇదొక మామూలు వాడుకపదము అయిపోయింది. కడప, కర్నూలు కాలవగురించి ఎస్టిమేట్సు కమిటీలోనేవుంది. ఎక్కడ economy కావాలో అక్కడ ప్రయత్నము చేయండి. Execution of projectsవిషయంలో unofficial members తో ఒకకమిటీని వేయండి. అప్పుడే నిజమైన ecomomy అమలు జరుగుతుంది. సంకిలిబ్రిడ్జిని 7 లక్షలు ఖర్చుపెట్టి నిర్మించారు. నిముషముతో తుడుచుకొనిపోయింది. మంత్రిగారు వస్తారంటే దానిరూపము మార్చుకొంది. భూమిలోనికి కూరుకుపోయింది. కడెంప్రాజెక్టు తుఫానువచ్చి కొట్టుకొని

పోయింది. దానికొరకు ఏదైనా కమిటీని ఏర్పాటుచేయండి అని వారికి మనవి చేస్తున్నాను. అమెరికావంటి దేశాలలో 15 వంతుల budjet మాత్రమే administration క్రింద ఖర్చుచేస్తున్నారు అని వారితాలూకు రిపోర్టువల్ల తెలుస్తోంది. మనదేశములో 60 వంతులవరకు administration మీద ఖర్చు చేస్తున్నారు. Economy తో పాటు efficiency కావాలి. Efficiency అనేది requirements of future construction and development. Efficiency ని పెంచి economy ని పెంచి administrative machinery లో సమగ్రమైన మార్పులు తీసుకొని రావడానికి ప్రయత్నించాలి. ఇందుకొరకు ఒక Expert Committee ని వేయాలని మనవి చేస్తున్నాను. ఉద్యోగాలలో వున్నవారిని తప్పిస్తున్నారు. Educated unemployed మన దేశములో విపరీతముగా వున్నారు. ఈ సమస్యను పరిష్కరించ డానికి ఏదయినా survey undertake చేయమని చెప్పుతున్నాను. 5 సంవత్సరాల ప్రణాళిక, 7 సంవత్సరముల ప్రణాళిక అమలు జరపాలి. సరియైన ప్రణాళికను ఏర్పాటు చేయకపోతే న్యాయముగాని, మంచిగాని జరుగదు. ఇక తిండి సమస్యవుంది. National Development Council లో చేసిన ఒక ముఖ్య నిర్ణయము వుంది. Wholesale trade ను జాతీయము చేయాలి. దీనిపట్ల ప్రభుత్వమువారు ఇంకా నిర్ణయముతీసుకొనలేకుండావున్నారు. ఈరోజున ధర హెచ్చుగావుందా, తక్కువగావుందా అన్నది సమస్యకాదు. రైతు తన చేతిలోవున్న పంటను తక్కువధరకు అమ్ముకొంటున్నాడు. తనచేయి దాటి మిల్లర్లయొక్క చేతిలోగాని, వ్యాపారస్థుని చేతిలోకాని పడినతరువాత ధరలు ఆకాశం అంటుతాయి, విపరీతమైన ధరలను వారు గుంజుకొంటారు. సంవత్సరము పొడుగునా మాడిపోయి పండించిన రైతుకు కడుపులోమంట అట్లాగే వుంటుంది. అతనికి ముక్తిలేదు. మార్పులు కాలానికి తరువాత పంటలువచ్చు కాలానికి రూపాయికి ఒక కానికన్న ఎక్కువ పెరగడానికి వీలులేదని ఒకనిర్ణయముచేయాలి. ఉన్న wholesale trade ను జాతీయముచేయాలి. రైతులకు సరసమైన, నిసలైన ధరలు లభించేటట్లు చేయడానికి ప్రారంభించాలి. మా జిల్లా గురించి రెండు విషయాలు మనవిచేసుకొంటాను. విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు చాల వెనుకబడిన జిల్లాలని అందరికితెలుసు. వెనుకబడిన జిల్లాలని ఒప్పుకొన్నది మాటలలోనేగాని, పనులలోకాదు. ఉన్నవిషయమిది. క్షమించాలి. ఒకనిర్ణయానికి రావాలి. ముఖ్యమంత్రిగారుకూడ అక్కడకువచ్చి చూశారు. తరచు మంత్రులు సంచారము చేయడము తటస్థిస్తోంది. అభ్యుదయకరమైన పనులు చేస్తున్నామని ఉపన్యాసములు యిచ్చినతరువాత ఏదయినా జరిగిపోయినదేమోనని అనుమానముకొలది చూడడానికి వెడుతూవుంటారు. ఇక్కడ వాకు ఒక చిన్నకథ జ్ఞాపకంవస్తోంది. మునుపు ఒక ఆసామి ఉండేవాడు. నిజానికి

అతనికి పిచ్చి. Mayor tea party ఇస్తాడని గ్రామంలోని పదిమంది పిల్లల్ని తీసుకొని వెళ్లాడు. తీరా పోతే tea లేదు, Mayor లేడు, party లేదు. పొమ్మన్నారు. "మాకుఅంటే అబద్ధము చెప్పావు. నీకుఅబద్ధమని తెలిసికూడ నీవు ఎందుకువచ్చావు?" అని వారు అతనిని ప్రశ్నిస్తే, అతను ఇంతమంది వెడితే నిజంగా tea party ఇస్తాడేమోనని అనుమానంవేసి వచ్చాను అన్నాడట. ఇదేరకంగావుంది మన పరిస్థితి. ఇన్ని అభ్యుదయ కార్యక్రమాలను గురించి ఉపన్యాసాలు యిస్తూవుంటే అక్కడ ఏదయినా అయిపోయినదేమోనని కొందరికి అనుమానం కలుగవచ్చు. ఈమధ్య వరదలువచ్చి చెరువులగట్లు కొట్టుకొనిపోయినవి. ఒక కన్నీటిబొట్టు విడవడానికి అక్కడకు వెడతారు. పెద్ద పెద్ద తాటికాయలంత అక్షరాలతో పత్రికలలో వేస్తూంటారు. పెద్ద పెద్ద జీవనదులు వున్నవి. గండికోట ప్రాజెక్టు వుంది. ఆప్రాజెక్టువలన విజయనగరం, శృంగవరపుకోట, భీమునిపట్నం తాలూకాలకు నీటి సదుపాయంవుంటుంది. అది ఇంకా investigation లోనే వుంది. నీరు వచ్చినట్లయితే Caltex వారు పట్టుకొనిపోతామని చెపుతున్నారు. ఇది తప్పితే ఇంకొక అవకాశము వారికి లేదు. తరతరాలుగా ప్రజలకున్న అవకాశాన్ని కోల్పోవలసి వుంటుంది. శారదానదిపైన కట్టవలసిన కడికొండ ప్రాజెక్టు వుంది. పూర్వం ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగావున్న రోజులలో తప్పనిసరిగా దీనిని రెండవ ప్రణాళికలో వేస్తామని వారు చెప్పారు. అయిపోయినదానిని గురించి మనవి చేయడం భావ్యంకాదుకాని చెప్పకుండా వుండలేకపోయాను. తక్కువడబ్బుతో ఎక్కువ లాభాన్ని పొందడానికి అవకాశముంటుంది. ఈ రెండు ప్రాజెక్టుల విషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తారని భావిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

*శ్రీ కె. వెంకటరెడ్డి : అధ్యక్షా, ప్రస్తుతం మనకు ఆహార సమస్య ముఖ్యమైనది. ఉదయగిరి తాలూకాలోని వాసనూరు, నేరేళ్ళవాగు స్కీము, నందవరము, దళబంధం చెరువుకు బొగ్గేరునుంచి supply channel ను ఏర్పాటుచేసే scheme, ఖాదర్‌పూర్ దళబంధం చెరువు అభివృద్ధి పథకం మొదలైనవి ప్రభుత్వంవద్ద 8 సంవత్సరములనుంచి pending లో వున్నవి. ఎన్నిసార్లు చెప్పినా Collector వద్దనుంచి report రాలేదని Revenue Board వారు చెప్పడము, బోర్డునుంచి Chief Engineer ఆఫీసుకు report రాలేదని వారు చెప్పడము ఇట్లాగే 10 సంవత్సరాలుగా జరుగుతోంది. ఏసంవత్సరానికా సంవత్సరం revised estimates వేయడంతో మరల అది మొదటికే వస్తోంది. ఈ ఆహారసమస్యను సత్వరముగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని నా మనవి.

మంత్రాంగంలో వుండే సంచలనం యంత్రాంగంలో యేమాత్రమూ కనబడడం లేదు. యంత్రాంగంలో చాలా మందకొడితనం వున్నది. ప్రభుత్వ యంత్రాంగంలో కావలసిన మార్పులు తీసుకురావడానికి ఒక కమిటీని వేస్తే బాగుంటుందని నా సలహా. అప్పుడే ఆహార సమస్య పరిష్కారమవుతుంది. మేము బడ్జెటు సమావేశాలలోనూ, మంత్రిగారు తాలూకాలకు వచ్చినప్పుడూ, మాకు కావలసిన ప్రాజెక్టులను గురించి చెప్పుకోవడము, మంత్రిగారు వ్రాసుకోవడము మాత్రమే జరుగుతున్నది కాని వాటిపై యేలాంటి చర్య తీసుకున్నట్టు కనుపించడంలేదు. తెలంగాణా ఉద్యోగస్థులకిస్తున్న జీతాలకంటె ఆంధ్ర ఉద్యోగస్థుల జీతాలు తక్కువగా వుండడం యీ మందకొడితనానికి ఒక కారణమని మాకు తెలుస్తున్నది. కాబట్టి ఆ తేడాలు లేకుండాచేస్తే ప్రజలకు సంబంధించిన పనులు త్వరగా జరుగడానికి అవకాశం వుంటుంది. కావలినుంచి వింజమూరుకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే స్కీము త్వరగా పూర్తిచేయవలసినదని కోరుచున్నాను. బావులకు subsidy యిచ్చే సందర్భంలో చాలా దుర్వినియోగం అవుతున్నది. ఉదయగిరి తాలూకాలో వింజమూరులో 13-72 సర్వేనెంబర్లలో బావులు త్రవ్వుకున్న తరువాత క్రొత్త application పోయిన సందర్భంలో తహసిల్దారు 200 రూపాయలు తీసుకుని 750 రూపాయలు sanction చేసినాడు. ఇట్లాంటివి అనేకం జరుగుతున్నాయి. ఇవన్నీ విచారించి వీటిపైన చర్య తీసుకోవలసినదని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అన్నిపార్టీలవారు మాట్లాడడానికి అవకాశం యిచ్చాను. ఇంక యీ చర్చ ఒంటిగంటకు ముగించబడును.

*శ్రీ యం. సత్యనారాయణరాజు : సాధారణ చర్చసందర్భంలో ప్రభుత్వ పక్ష సభ్యులకు మాట్లాడడానికి అవకాశం యిచ్చారు— బాగుంది.కాని కోత తీర్మానాలు ప్రతిపక్ష సభ్యులిచ్చారు కనుక ఎక్కువ అవకాశం యీ దినం ప్రతిపక్ష సభ్యుల కివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : నేను అందరికీ అవకాశం యిస్తాను. అధికసంఖ్యాకులైన ప్రభుత్వపక్ష సభ్యులను మాట్లాడనివ్వకుండా కేవలము ప్రతిపక్ష సభ్యులకే అవకాశం యివ్వాలనడం సబబైనదికాదు.

*ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి): అధ్యక్షా, గౌరవసభ్యులుపలువురు అన్ని రంగాలలోనూ, ప్రభుత్వానికి చాలా సూచనలు చేశారు. వారందరికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. మొట్టమొదట శ్రీ శంకరయ్యగారు చర్చను ప్రారంభిస్తూ, "కేరళలో అలా జరిగింది, యిలా జరుగుతూవున్నది. ఆహా, ఓహో" అంటూ చెప్పారు. వారికది సహజమే; తప్పేమీలేదు. కాని మళ్లా నేను

ప్రతి విషయానికి సమాధానం చెప్పాలంటే కొంచెం అలజడిగా వుంటుం దేమోనని నేను చెప్పదలచుకోలేదు. కేరళలో ఆహార సమస్య అంతా అదుపు లోకి వచ్చిందని వారు చెప్పారు. కాని ఇటీవలనే కేరళ కమ్యూనిస్టుపార్టీ సభ్యులలో ఒకరు చాలా తీవ్రంగా విమర్శించినట్లు పత్రికలలో చదువుకున్నా మని పూరికే జ్ఞాపకానికి తెస్తున్నాను. తరువాత ఎన్నికల సందర్భంలో మంత్రులు పోకూడదని చెప్పారు. దాన్ని గురించి ఇదివరకే ముఖ్య మంత్రిగారు చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు కాంగ్రెసుపార్టీ తరఫున మంత్రులుపోయి ప్రజలను సహాయం చేయాలని అర్థించడంలో యేమాత్రం తప్పులేదని చెప్పారు. దేవికుళం ఉపయెన్నిక సంగతి శ్రీ శంకరయ్యగారు తీసుకువచ్చారు. దేవికుళం ఉపయెన్నిక రేపు జరుగుతుందనగా క్రిందటి రోజు కొన్ని లక్షల రూపాయలు బీదలకు పంచిపెట్టబడ్డాయని పత్రికలలో చదువుకున్నాం. ఏ కారణంవల్ల పంచబడ్డాయో నాకు తెలియదు. అది నిజమో అబద్ధమో నాకు తెలియదు. కాని యీ ప్రభుత్వం యేదైనా చేయదలచుకుంటే దొడ్డిదారిని చేయాలనే సంకల్పం యెప్పుడూలేదు. ఖచ్చితముగా ప్రజలదగ్గరకు పోయి యిదివరకుచేసిన కార్యక్రమం, యికముందు చేయబోయే కార్యక్రమం ప్రజలముందుపెట్టి వారి సహాయాన్ని అర్థించడంలో తప్పేమీలేదని మేము అను కుంటున్నాము. శ్రీ మౌలానా సాహేబుగారు 'వందునగండి' స్కీముగురించి చెప్పారు. దానిని ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే తీసుకుని, 1956 వ సంవత్సరం లోనే పూర్తిచేశారు. ఈమధ్య నవంబరు నెలలో అధిక వర్షాలవల్ల surplus weir కి గండిపడడం జరిగింది. ఈగండిని మూయడానికి ఏర్పాట్లుచేశారు. బహుశ యిప్పటి కది బాగుచేసి వుంటారనుకుంటున్నాను. వారు గనుల త్రవ్వకంగురించి చెప్పారు. ఈ అంశంపై కొంత కృషి జరుగుతున్నది. ఈ రాష్ట్రంలో socio-economic survey చేయించాలని ప్రభుత్వం అనుకుంటున్నది. అయితే మొత్తంరాష్ట్రంలో జరపాలనా లేక కొంతప్రాంతంలో వివరంగా జరపాలనా అనే అంశంపై ఆలో చన జరుగుతున్నది. కొద్దిరోజులలోనే ఒకనిర్ణయం చేసుకోగలమని నేను మనవి చేస్తున్నాను. శ్రీమతి అమ్మన్నరాజాగారు మాట్లాడుతూ serums, vaccines గురించి చెప్పారు. వాటిని ఇంకోచోటినుంచి తీసుకురావడం బాగులేదన్నారు. The Institute of Preventive Medicine and Central Public Laboratory ఒకటి హైదరాబాదులో వున్నది. అది ఇప్పుడు తెలంగాణాలోని వైద్యసంస్థల అవసరాలను మాత్రమే తీర్చగలుగుచున్నది. ఆంధ్రప్రాంతమునకు కావలసిన వాటిని King Institute, Guindy నుండి తెప్పించుకుంటున్నాము. అదికూడా అవసరంలేకుండా vaccines, serums యిక్కడనే మనం తయారు చేసుకోవా లనీ, ఆకార్యక్రమం 1-4-1959 తేదీకి పూర్తిచేయాలనికూడా ప్రభుత్వ సంకల్పం. ఇక్కడవున్న సంస్థను గిండీలోవున్నసంస్థవలె అభివృద్ధిచేయడానికి 10

లక్షల రూపాయలు recurring ఖర్చు, 14 లక్షల రూపాయలు non-recurring ఖర్చు మొత్తం 24 లక్షల రూపాయలు ఖర్చుఅయే కార్యక్రమం ప్రభుత్వం ముందుఉన్నది. కళాశాలలో ప్రవేశం గురించి వారు చెప్పారు. ఈ అంశంపై చర్చ వచ్చినప్పుడు కళాశాలలో ప్రవేశమునకు అనుసరించే సూత్రాలను గురించి విద్యామంత్రిగారు, ముఖ్యమంత్రిగారు వివరించి చెప్పారు. అది న్యాయమే అనుకొంటున్నాము. వెనుకబడిన ప్రాంతాలున్నాయి. అభివృద్ధి చెందిన ప్రాంతాలున్నాయి. అభివృద్ధిచెందిన ప్రాంతాలతో వెనుకబడిన ప్రాంతాలకు పోటీ పెట్టడం న్యాయంకాదు.

అందుచేత కొన్ని areas ను backward areas గా treat చేయడము న్యాయముగానే వున్నది. అయితే వారు ఇంకొక సూచనచేసినారు. Backward areas అనీ, 'backward communities'అని కాకుండా 'Backward families' అని నిబంధనలను సవరించమన్నారు. ఇప్పుడు మనకుతెలిసినంతవరకు backward communities అని, backward classes అని ఉన్నవి. అందుచేతనే వారికి ఎక్కువ percentage యివ్వాలనే నిర్ణయము చేయబడిందని మీకందరకు తెలుసును. కాని వారుచేసినసూచనప్రకారం ఏ region లో వున్నా ఏ community కు చెందినా backward family అయితే వారికి concessions యివ్వాలని అర్థము వస్తున్నది.

*శ్రీ కె. సుబ్బారావు (హిందుపూర్ - జనరల్): University areas ను separate చేయడమువల్ల పాస్ మార్కులలోకూడ difference వస్తున్నది. అందుచేత ఏ region కు ఆ region ను separate గా వుంచడము మంచిది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఆంధ్రప్రాంతమునుంచి వచ్చిన ఉద్యోగులు బాధపడుతున్నారని, తెలంగాణా వారివలె ఆంధ్రకుకూడ ఒక regional committee కావాలని కోరనందుకు నేను చాలాసంతోషిస్తున్నాను. ఏది ఏమయి నప్పటికిని తెలంగాణా చాలా వెనుకబడినప్రాంతమనీ అందుచేతదీనికి separate గా ఒక regional committee వుండాలని మనమందరము ఒప్పుకున్నాము. అది న్యాయముకూడ. వారికి సరియైన రక్షణ కలుగజేసిన వారమవుతాము. ఆంధ్ర ప్రాంతమునుంచి వచ్చిన ఉద్యోగులకు అన్యాయము జరిగితే తప్పకుండా మనము సరిదిద్దవలసిన అగత్యమున్నది. అంతమాత్రమున దీనికి ప్రత్యేకముగా ఒక కమిటీ వేయవలసిన అవసరము లేదనే నేను అనుకుంటున్నాను. సర్వీసెస్‌కు సంబంధించినంతవరకు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని ఉద్యోగుల కెవ్వరికి అన్యాయము జరుగకుండా సాధారణముగా వారికివున్న హక్కులు

కాపాడేబాధ్యత ప్రభుత్వముయందు, గౌరవసభ్యులయందు వున్నదని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వము తప్పకుండా యీ విధముగా చేస్తుందని నేను మనవిచేస్తున్నారు.

రెండవ విషయము M. L. As. కమిటీలకు పోయినప్పుడు సరియైన T.A. లు యివ్వలేదని ఆక్షేపించినారు. ఇది చాలా స్వల్ప విషయము అయినా కమిటీయొక్క హోదానుబట్టి T. A.లు నిర్ణయించాలి. సాధారణముగా జిల్లాలలో వున్నకమిటీలకు శాసనసభ్యులు వెళ్ళవలసివస్తే రాత్రులందు ప్రయాణముచేయవలసిన అవసరములేదు. సాధారణముగా జిల్లాలోనిగ్రామాలు అన్ని కేంద్రానికి 40 లేక 50 మైళ్ల దూరములోనే వుంటాయి. ఆకమిటీలకు హాజరయ్యేవారిలో కొంతమంది ఫస్టుక్లాసు, కొంతమంది 2nd class లో ప్రయాణము చేస్తే హెచ్చు తగ్గు కనుపిస్తుందనే భయము తప్ప వేరొకటిలేదు. ప్రభుత్వానికి అంతమాత్రముచేత ఖర్చువుతుందని భావించడము లేదు.

శ్రీ జి. నారాయణరెడ్డి (ఆసిఫాబాద్ - జనరల్) శాసన సభ్యులుకమిటీలకు వెళ్లేటప్పుడు discrimination చూపిస్తున్నారు. కాని యీ కమిటీలకు officers కూడ వస్తూవుంటారు. The officers are drawing 1st class fare whether they go on Government duty or whether they attend Committees. There is no discrimination there. So why not the M. L. A. also draw the eligible first class irrespective of the nature of the committee?

మిస్టర్ స్పీకర్ : అది సాధ్యపడే విషయము కాదనుకుంటాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : తరువాత S. S· L. C. examinations జరుగుతున్న పద్ధతిని విమర్శిస్తూ ఎవరో ఒక విద్యార్థి copy కొట్టినంత మాత్రముచేత ఆ centre విద్యార్థులందరిని debar చేయడము జరుగుతుందనిన్నీ ఇది విద్యార్థులకు, తల్లిదండ్రులకు చాలా కష్టముగా వుందనిన్నీ చెప్పినారు. ఇది నిజము కాదు. మొత్తము క్లాసంతా wholesale గా కాపీ చేసినప్పుడే మొత్తము debar చేస్తున్నారు. ఆ సమయములో ఎవరైనా ఒకరిద్దరు విద్యార్థులు నిజాయితీతోవుంటే వారు అందరితోపాటు suffer అవుతున్నారేమోగాని ఒకరిద్దరు కాపీకొట్టినందువల్ల క్లాసులోవున్న విద్యార్థులందరినీ debar చేస్తున్నారనడము సముచితముకాదు. పరీక్షల ముందు సరియైన precautions తీసుకుంటూనే వున్నారు. ఎన్ని precautionsతీసుకున్నప్పటికి అక్కడక్కడ లోపాలుజరుగుతూనే వున్నవి. అందుచేత ఈ విషయములో సమగ్రమైన చర్యలు తీసుకొనవలసిన బాధ్యత మనపై వున్నది.

హరిజనులకు యిండ్లస్థలాలుయిచ్చేవిషయములో నేను నిన్ననే సభవారికి మనవిచేసినాను. ఇది చాలా పెద్ద కార్యక్రమము. అయినప్పటికి ప్రభుత్వము సాధ్యమయినంత హెచ్చు మొత్తమును ఈ పద్దు క్రింద కేటాయించి వీలయినంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలనే చూస్తూవున్నది. మన second five year plan లో యీ పద్దుక్రింద 9 లక్షలువరకు ఖర్చు చేయవచ్చనే provision వున్నది. కాని ఆ మొత్తమునకు అదనముగా సుమారు 6 లక్షల రూపాయలకుపైగా కేటాయించాలని నిర్ణయించినాము. ఈ సమస్య దాదాపు అన్ని జిల్లాలలోను వున్నది. కొన్ని జిల్లాలలో మెట్ట, మరికొన్ని జిల్లాలలో మాగాణీ భూములు వున్నాయి. మెట్ట ప్రాంతాలు మాత్రమే తీసుకొని మాగాణీ ప్రాంతాలు తీసుకొనడము లేదని అనుకోవడము చాలా పొరపాటు. West Godavari, Guntur, Krishna ఇంకా అనేకజిల్లాలలో యీ కార్యక్రమము take-up చేయవలసివున్నది ఒక్క సంవత్సరములోనే లక్ష రూపాయలనుండి, 15లేక 16 లక్షల రూపాయల వరకు increase చేసినాము. తమరుకూడ ఈ విషయములో నాతో ఏకీభవిస్తారనే ఆశిస్తున్నాను. అదేవిధముగా వచ్చే సంవత్సరములోకూడ మనము ఎక్కువ మొత్తాన్ని యీ కార్యక్రమము కొరకు వినియోగించడానికి ప్రయత్నించవచ్చును. శ్రీ కృష్ణమాచారిగారు Electricity Tariff rate లో వ్యత్యాసాలు వున్నాయని చెప్పారు. తెలంగాణా ప్రాంతములో కొన్ని గ్రామాలలో Andhra Tariff rates, అదేవిధముగా ఆంధ్ర ప్రాంతములోని కొన్ని గ్రామాలలో తెలంగాణా Tariff rates వున్నాయని, అందువల్ల ప్రజలకు చాలాయిబ్బంది కలుగుతున్నదనీ చెప్పినారు. అది నిజమే అయియుండవచ్చును. మొత్తంమీద Andhra Tariff rates తీసుకొనిరావాలంటే ఇప్పుడున్న rates ను modify చేసుకొనవలసిన అవసరమున్నది. ఈ విషయంలో legislation తీసుకొని రావలసివున్నది. Lgislation తీసుకొని రావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అయితే దీనిలో ఒక చిన్న ఇబ్బంది ఉంది. ఇప్పుడు ఆంధ్రలోవున్న Tariff rates పైన కొన్ని writ appeals pending లో వున్నవి. ఆ writ appeals High Court లో dispose off కానంతవరకు మనము legislation తీసుకొని రావడానికి వీలుండదేమోనని అనుకుంటున్నాను. మొత్తముపైన ఆంధ్రలో వున్న Tariff rates తెలంగాణాకు వర్తిస్తాయని ప్రభుత్వము ఉత్తరువులు జారీ చేసినది. అంతకుముందు జరిగే కార్యక్రమానికి మాత్రమే తెలంగాణా Tariff rates తెలంగాణాకు మాత్రమే వర్తిస్తాయి. ముఖ్యంగా నాకు నా శాఖ ఉద్యోగులు ఈ విషయంలో కొంత సమాచారము అందజేసినారు. Domestic consumption కు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో వున్న Tariff

rates లో ఏమంత పెద్ద వ్యత్యాసము లేదనిన్నీ, agricultural needs కు సంబంధించినంతవరకు ఆంధ్ర Tariff rates, తెలంగాణా Tariff rates కంటె కొంచెం తక్కువగా వున్నాయనీ తెలుస్తున్నది. ఇప్పుడు High Court లో pending లో వున్న writ appeals dispose off అయిపోగానే వీలయినంత తొందరగా legislation తీసికొనివచ్చి యీ రెండు ప్రాంతాలలోవున్న Tariff rates ను సమన్వయము చేయాలనే ప్రభుత్వము యొక్క సంకల్పము అని నేను తమకు మనవిచేస్తున్నాను.

ఇక ముఖ్యమైన విషయము—తెలుగును రాష్ట్ర పరిపాలనా భాషగా చేయాలని పెక్కుమంది సభ్యులు అంటున్నారు. తమరు కూడ ఈ విషయంలో శ్రద్ధ వహించి కృషి చేస్తున్నారు. కనీసము జిల్లాలలో వున్న ఆఫీసులలో నయినా తెలుగు ప్రవేశపెట్టాలని కొందరు సభ్యులు సూచించినారు. బహుశా, తమరు, తమవంటి పెద్దలు, సభానాయకులు ఒక కార్యక్రమమును చేబట్టి దానిని నడిపిస్తున్నారు. ఈవిషయంలో నేను ప్రస్తుతము జోక్యంచేసుకొని ఏమి చెప్పాలో తెలియదు. నేను చెప్పడము కూడ న్యాయముగాను, సముచితము గాను వుండదు. అయినప్పటికి కనీసము జిల్లాస్థాయిలోనైన తెలుగుభాష ప్రవేశ పెట్టాలన్న విషయము మీముందరనే ఆలోచనలోవున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, తమరు రాష్ట్రస్థాయిలో ఆలోచిస్తున్నారు. మేము జిల్లాలస్థాయిలోనైన తెలుగును ప్రవేశపెట్టమని కోరుచున్నాము.

మిస్టర్ స్పీకర్ : రాష్ట్రస్థాయిలోచేస్తే జిల్లాస్థాయిలో అవుతుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : రాష్ట్రస్థాయిలో అమలుపరచితే జిల్లాలలో automaticగా వస్తుంది. ముఖ్యముగాLocal Administration Departmentలోని circulars, ordersమొదలగునవి తెలుగులోనే నడిపేశక్తి మనకు త్వరలోనేకలుగ వచ్చును. శ్రీ యదము చిన్నయ్యగారు నాకు మిత్రులు. వారు మా గుంటూరు జిల్లాలో ముఖ్యముగా మాగాణీ ప్రాంతమయిన రేపల్లె తాలూకానుంచి వచ్చినారు. రోడ్లు కొద్దిగా చెడిపోయినప్పటికి, ఎక్కువగావున్న ప్రాంతము. Drainage facilities గురించి చెప్పినారు. మనకు అధికముగా పంటపండాలంటే తప్పకుండా drainage facilities వుండవలసినదే. ప్రస్తుతానికి యీ drainage facilities improve చేయడానికి కొన్నిలక్షల రూపాయలను ప్రతిసంవత్సరము ఖర్చుపెట్టుతూవున్నాము. నిన్ననే ఈవిషయముగురించి ఎగువసభలో మనవి చేసినాను. ప్రతిసంవత్సరము delta areas లో drainage facilities గురించి

separate taxes లాంటివేదైనా వసూలుచేస్తే ఈకార్యక్రమము మరింత తొందరగాఅవడానికి అవకాశమున్నది. రైతులుకూడ చాలాచోట్లఇవ్వడానికి సిద్ధముగావున్నారు. ఆ వసూలుచేయబడిన డబ్బును separate fund గాపెట్టి budget తో సంబంధములేకుండా యీ కార్యక్రమాన్ని చురుకుగా కొనసాగించవచ్చును. ఈడబ్బును సక్రమముగా వినియోగించడానికి Chief Engineer లాంటివారి అధ్యక్షతను ఒకకమిటీనువేసి ఆకమిటీలో గౌ॥ శాసనసభ్యులను మెంబర్లుగా వేస్తే చాలా బాగుగావుంటుంది. కాబట్టి యీ విషయము మన శాసనసభలోని పెద్దలంతా ఆలోచించదగినది. ఈవిషయములో గౌరవసభ్యులంతా ఒక నిర్ణయానికివస్తే మనకు చాలా ప్రయోజనకరముగా వుంటుందనే ఆశ నాకువున్నది

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు గ్రామాలలో రోడ్లు బాగాలేవని చెప్పారు. ఆ సంగతి ప్రభుత్వానికి కూడా తెలుసు. వీలైనంతవరకు ఈ సంవత్సరం స్టేటు రోడ్స్‌కు, జిల్లాబోర్డు రోడ్స్‌కు, విలేజ్ రోడ్సుకు ఇదివరకు ఇస్తున్న గ్రాంట్సు కంటె 80 లక్షల రూపాయలను అదనంగా కేటాయించటం జరిగింది. స్టేట్ రోడ్లకు 40 లక్షలు. Sugar cane ఏరియాలలో సెస్ నిధి నుండి 20 లక్షలు, జిల్లాబోర్డుల రోడ్లకు 15 లక్షలు, తెలంగాణా ప్రాంతములో జిల్లాబోర్డుల రోడ్లకు అదనంగా మరో 5 లక్షలు— ఈ విధంగా కేటాయించాము. అంతకంటే ఎక్కువ కేటాయించటానికి మన ఆర్థిక పరిస్థితులను గూర్చి కూడా ఆలోచించు కోవాలి.

శ్రీ అహమ్మదాలీఖాన్‌గారు మైనర్ ఇరిగేషన్ గురించి ఎగ్రికల్చరిస్టులకు ఏ విధంగా సహాయము చేయవలసినదీ చెప్పారు. మైనర్ ఇరిగేషన్‌కు ఎంత ప్రాముఖ్యమున్నదీ మన అందరకు తెలుసు. దాని గురించి వేను జనరల్ డిస్కషన్‌లోనే చెప్పాను. ఎగ్రికల్చరల్ సెక్టారులోగాని, P. W. D. సెక్టారులోగాని మనం అదనంగా ఖర్చు పెట్టుచున్నాము. మైనర్ ఇరిగేషన్ క్రింద గత సంవత్సరం తెలంగాణాలో 24 లక్షలను కేటాయిస్తే ఈ సంవత్సరము 71 లక్షలను కేటాయించాము.

శ్రీమతి కమలాదేవిగారు హౌస్ సైట్స్‌గురించి, భువనగిరి తాలూకాలో బ్రీచ్‌డ్ టాంక్స్ గురించి చెప్పారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 33 బ్రీచ్‌డ్ టాంక్స్ 4 వేల ఆయకట్టు కల్గినవాటికి 373,000 రూపాయల కార్యక్రమాన్ని మనం ఎస్టిమేట్ వేశాము. దానిలో 1700 ఆయకట్టు కల్గిన 26 టాంక్‌ల కార్యక్రమం ప్రారంభమైనది. మిగిలిన కార్యక్రమం ప్రోగ్రెస్‌లో వుందని మనవి చేస్తున్నాను. రెండవ పంచవర్షప్రణాళికలో 44 బ్రీచ్డ్ టాంక్సుకు 8½ లక్షల రూపాయలతో రిపేరుచేయాలని నిర్ణయించాము. 16 Tanksకు

శాంక్షన్ అయినవి. మిగిలిన వాటికి sanction కాగానే కార్యక్రమం ప్రారంభ మవుతుంది.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు Women Welfare గురించి చెప్పారు. Women జోక్యం కల్గించుకొంటే కార్యక్రమాలు ముందుకుపోతాయని మనకు తెలుసు. కొన్ని గ్రామాలలోని సంగతులను వారు చెప్పారు. వారు అచ్చట ఇస్తున్న ప్రోత్సాహానికి నేను అభినందిస్తున్నాను.

శ్రీరాములుగారు మీడియమ్ ప్రాజెక్టుల గురించి, వంశధార గురించి చెప్పారు. ఆంధ్రప్రభుత్వము వున్నప్పుడే దీనిని చేర్పించాలని పట్టుదలగా ప్రయత్నించాము. దీనిని రెండో పంచవర్ష ప్రణాళికలో include చేశారు. కాని దురదృష్టవశాత్తు దానిని గొట్టాందగ్గరనా లేక గుడారివద్దనా లేక మదనాపురం వద్దనా అనే భేదాభిప్రాయం శాసన సభ్యులలోనే కల్గింది. అందుచేత అది మన చేయిదాటి పోయింది. Central Water Power Commission వారు ప్రత్యేకంగా investigate చేస్తున్నారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ): తుంగభద్ర ఎగువ కాలువ గురించి కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

*Sri K. Brahmananda Reddy*: The investigation of the scheme at the alternative site of Gudur is nearly completed and the plans and estimates are under preparation under the auspices of the Central Water Power Commission. This is so far as Vamsadhara is concerned. తుంగభద్ర హైలెవెల్ కెనాలు గురించి కొన్ని విషయాలు చర్చలోనే మనవి చేశాను. ఎన్ని అభ్యంతరాలు కల్గిన మనం ఎంతో పట్టుదలతో 23 కోట్ల స్కీమును చేర్పించుకొన్నాము. దరిమిలా ప్లానింగ్ కమిషన్ వారు దానిని రెండు స్టేజీలలో చేయాలని చెప్పారు. మొదటిది 13 కోట్లలో అయ్యేది. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్ళి ప్లానింగ్ కమిషన్ వారితోను, ఇరిగేషన్ శాఖ చూస్తున్న త్రివేదిగారితో 2 స్టేజీలైనా ఫరవాలేదు. కాని మీరు మొత్తం స్కీమునంతా అంగీకరించాలనికోరారు. ఇప్పుడు మీరు అంగీకరించక పోతే మైసూరు ప్రభుత్వంతో మాకు సంబంధాలు వున్నాయి కనుక కొన్ని ఆటంకాలు కలుగవచ్చు. అందుచేత మీరు స్కీమునంతా అంగీకరించి first stage execute చేయండి తరువాత రెండో స్టేజి చేయవచ్చు." అనికూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు ఆలోచిస్తామన్నారు. ఇటీవల నేను, వి. బి. రాజుగారు ఢిల్లీ వెళ్ళినపుడు మరల దీనిగురించి ప్రస్తా

వించాము. we agree to sanction the scheme in two stages అని వారు అన్నారు. అంటే స్కీమునంతా అంగీకరించినట్లేనని నేను అనుకొన్నాను.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: అంటే స్కీమంతా sanction చేసి two stages లో కడతామని ఒక అర్థం లేక ... ...

**Sri N. Sanjeeva Reddy*: We cannot say that the whole thing is sanctioned. The whole scheme is approved but the sanction of the scheme for execution will be by two stages. That means there will not be any inter-state trouble for this. They said : "You cannot find money for the whole scheme; therefore you will be allowed to spend Rs. 13 crores out of Rs. 25 crores." It is a question of finding money.

For Nagarjunasager, they say: "It is a whole scheme of Rs. 80 crores. There is no stage question." But here they accepted the second stage—they say : first stage and the second'. For the present sanction is only given for the first phase. When we can find money, the second stage also will be sanctioned. that is the difference between the Nagarjunasagar and the Tungabhadra High Level Channel.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : కాబట్టి అందులో 1959-60 సం.నకు 71 లక్షల రూపాయలు తుంగభద్ర హైలెవెల్ కెనాల్ స్కీము క్రింద శాంక్షన్ అయినది. చీఫ్ మినిస్టరుగారు చెప్పినట్లు నిజాంసాగర్ కు తుంగభద్రకు వారు ఒప్పుకొన్న దానిలో భేదం కనబడుతోంది. ఆంధ్ర ప్రజలకు నిజాంసాగరు పూర్తిగా వినియోగపడే స్కీము. టన్నెల్సు, కాలవలు, అదేమాదిరి design అయినవి. "We do agree to the entire scheme in two stages" అని వారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు మనకు allot చేయగలిగిన డబ్బుమీద, ఖర్చుపెట్టుకొనే దానిమీద ఆధారపడి ఉంటుందని మనవిచేస్తున్నాను.

ధర్మభిక్షంగారు కొన్ని ప్రాజెక్టుల సంగతి చెప్పారు. పాలేరు ప్రాజెక్టు ఖరీదు దాదాపు రు. 4 లక్షలు, ఆయకట్టు వెయ్యి ఎకరాలు. దీనిని అగ్రికల్చర్ సెక్టారులో ద్వితీయ ప్రణాళికలోనే తీసుకొనవలెనని సంకల్పం ఉన్నది. The scheme is under investigation. ఇంకా కొన్ని ప్రాజెక్టుల సంగతి మిత్రులు రాములుగారు, యితరులు చెప్పారు. మనకు పెద్ద నదులు మధ్యరకం నదులు అనేకం ఉన్నవి. ప్రతి జిల్లాకు అనేక స్కీములు వేయవచ్చును. పెద్ద ప్రాజెక్టులు గాక మీడియమ్ ప్రాజెక్టులు అనేకం మన రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్నవి. కాని అన్నిజిల్లాలలోని అన్ని స్కీములుతీసుకొనుట అసాధ్యం. Probably our

commitment under irrigation in the third five year plan will be very very great. ఇర్రిగేషన్‌కు Commitment ఎక్కువైతే ఇతర sectors లో నష్టము జరుగుతుంది. పవరుకు, పరిశ్రమలకు తక్కువ డబ్బు కేటాయించవలసి వస్తుంది. అది రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. పవరు యింకా అభివృద్ధి చెందాలి. రహంతుల్లాగారు మాట్లాడుతూ వెనుకటి ఆంధ్రరాష్ట్రంలో పవరు బాగా develop అయినదని యిప్పుడు కుంటు పడిందని అన్నారు. కొంతవరకు నిజమే. అప్పుడు పవరు సప్లై కొరతగా ఉన్నదని ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి చురుకుగా పని చేశాము. రు. 22, 23 కోట్లు ఖర్చుపెట్టాము. కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము తెలంగాణా ప్రాంతంలో కూడా ఆంధ్రప్రదేశ్ గాక మునుపు 20 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఉంటే పోయిన సంవత్సరం 110 గ్రామాలకు యిచ్చారు. ఇప్పుడు యింకా 100 గ్రామాలకు పైన ఎక్కువ చేయాలని ఉన్నది. డిపార్టు మెంటువారు కూడ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయుటకుగాను ఎంతడబ్బు యిస్తే అంత వినియోగించుటకు గాను సిద్ధముగా వున్నారు. ప్రభుత్వం వీలైనంత వరకు ఆ స్కీములకు డబ్బు యిస్తున్నది. వచ్చే రెండు సంవత్సరములలో యింకా అదనంగా provide చేయాలని ఉన్నది. ఇతర సెక్టార్సు నుంచి మిగిల్చిగాని, పబ్లిక్ నుంచితీసుకొనిగాని ఆ కార్యక్రమము తగ్గకుండా చేసుకొనవలసిన అవసరం ఉన్నది. Basic Industries, ఇతర పరిశ్రమలు డెవలప్ కావాలంటే విద్యుచ్ఛక్తి చౌకగా లభించాలి.

శ్రీ రామమూర్తిగారు భూసంస్కరణలగురించి మాట్లాడినారు. దీనిపైన ఎంత తక్కువగా మాట్లాడితే అంతమంచిదని అనుకొంటున్నాను. అన్ని రాష్ట్రములకంటె ముందు ఒక బిల్లు తయారుచేసుకొనడం, శాసనసభలో ప్రవేశపెట్టడం సెలెక్టు కమిటీకి పంపడంజరిగింది. అది అభినందించవలసిన విషయం. రానున్న కొద్దిమాసములలో తగు నిర్ణయములు చేయుట జరుగుతుందని ఆశిస్తున్నాను.

N. G. O. ల విషయం చెప్పారు. వారికి జీతాలు ఎక్కువచేయుట బాగానే ఉన్నదికాని, వారికి ఎక్కువయిచ్చే డబ్బుకొరకు వేరే పన్నులు వేయుట న్యాయంకాదని, అది N. G. O. ల పైన ప్రజలను రెచ్చగొట్టినట్లవుతుందనే భావాన్ని వారు వెలిబుచ్చారు. N. G. O. ల కొరకు ప్రభుత్వం పన్నులు వేస్తుందని ఎవరూ చెప్పలేదు. ఈ కార్యక్రమమునకు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలెను గనుక డబ్బు చేకూర్చుకొనవలెనని చెప్పారు. ఆర్థికస్థోమతు ఎక్కువ చేసుకొనవలెనుకదా? ఆవిషయం శాసనసభ ఆలోచించాలి. అంతేగాని N. G. O. ల పైన ప్రజలను దాడిగా తోలినారనేభావం శ్రీ రామమూర్తిగారు కలిగించడం మంచిదికాదు.

Economy Committee విషయం చెప్పారు. గుమాస్తాలను, బంట్రోతులను తీసివేస్తున్నారని అనుకొంటున్నారు. అనవసరమైతే పెద్ద ఉద్యోగులను కూడ spare చేయలేదు. దీనివల్ల దాదాపు 30 లక్షలు సేవింగ్సు వస్తుంది. ఇంకా save చేయుటకు వీలవుతుందేమో పరిశీలిస్తున్నాము. డబ్బు దుబారా కాకుండా చేయుటకు ఈ ప్రభుత్వం సంకల్పించి, ఆ నిశ్చయంతోనే ఆ కమిటీ కార్యక్రమం జరుగుతోంది.

Wholesale trade విషయం ఇటీవల పత్రికలలో చూచే ఉంటారు. అందరికీ తెలిసే ఉంటుంది. దాని విషయం ప్రత్యేకంగా చెప్పను.

వెంకటరెడ్డిగారు, ఉదయగిరి తాలూకాలో చిన్న స్కీములను గురించి చెప్పారు. నోళ్ళవాగును గురించి చెప్పినట్లున్నారు. Secretariat పరిశీలనలో ఉన్నది. Financial aspect చూస్తున్నారు. కొద్దిరోజులలో వస్తుంది. దళబంధన్ చెరువు, ఖర్గాపూర్ చెరువు గురించి చెప్పారు. అవి వివిధ stages లో ఉన్నవి. ఉదయగిరి తాలూకా చాల వెనుకబడిన ప్రాంతం. తప్పక సానుభూతితో ఆలోచిస్తాము. ప్రభుత్వం తగునిర్ణయాలు చేస్తుందని ఆశిస్తున్నాను.

*శ్రీ పి. గోపాలరెడ్డి (తిరుత్తణి-జనరల్) : అరణియార్ ప్రాజెక్టు క్రింద మన ఆంధ్ర ప్రాంతంలో నిలిచిపోయే గ్రామాలకు మద్రాసు ప్రభుత్వం compensation యివ్వలేదు. ఈ సప్లిమెంటరీ డిమాండులో కూడ వారికి ఏమీ provision పెట్టలేదు 1-4-59 నుంచి విడిపోతుంది. ఆ గ్రామాలకు compensation యివ్వడానికి provision పెట్టి ఆ లోగా యివ్వగలిగే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ఈ సప్లిమెంటరీడిమాండ్సులో వీలులేకపోయినా మార్చిలో మళ్ళీ సప్లిమెంటరీడిమాండ్సు వస్తాయి. అవసరమయితే అప్పుడు ఏర్పాటు చేసుకోవచ్చు. గౌ. సభ్యులు చేసిన సూచనలు, ముఖ్యమైన వాటన్నింటికీ సమాధానం చెప్పాననుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : పత్రికలలో ఒకవిషయం చూచినాము. పార్లమెంటులో బిల్సు కార్యక్రమం జరుగుతున్నప్పుడు మెంబర్సు అక్కడా యిక్కడా కూర్చొంటున్నారని, ఎవరి స్థలములలో వారే ఉండాలని ఒక question raise చేశారు. నా ఉద్దేశం— యిక్కడ మన convention ప్రకారమే పోదాము. Question hour లో మాత్రం గౌ. సభ్యులు strict గా వారి వారి సీట్సులోనే కూర్చోవలెను. బయటకుపోతే bobbies లోకి పోవచ్చుమగాని, ఇక్కడ మాత్రం ఎవరిస్థలాల్లో వారు కూర్చోవలెనని కోరుతున్నాను— Poll జరిగే

టప్పుడు కూడ అదేప్రకారం సీట్సులో కూర్చోవలెనని కోరుతున్నాను తక్కిన సమయములలో మనపద్ధతి మనది.

I request the hon. Ministers also kindly to sit in their respective seats.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : మన పద్ధతి బాగానే ఉన్నది.

*Demand No. IX - Irrigation - Rs. 4,91,600*

*Mr. Speaker:* The question is :

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Re. 1

'Not taking up the execution of medium and minor projects in Telangana area as provided in the Second Five Year Plan.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To elicit the further details of Scheme of the Improvement to the Distributory System of K.C.Canal.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To elicit the fuller details of the Investigation of the Projects on Godavari-Pochampadu Project so far secured.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'హుజూరునగరు తాలూకాలో వేములూరు ప్రాజెక్టును పూర్తి చేయుటలో జాప్యం జరుగుతున్నందుకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'నల్లగొండజిల్లా మైనరు ఇరిగేషన్ కాన్ఫరెన్సుకు నా పేరుతో పంపబడ్డ ప్రతిపాదనలను అన్నింటిని గుర్తించి అమలుజరుపుటకు నిర్ణయించకపోవడమును గురించి చర్చించుటకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'నల్లగొండ జిల్లా మైనరు ఇరిగేషన్ సబ్ కమిటీలోకి జిల్లా రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులను చేర్చుకోగలందులకు కోరినను తీసుకోని విషయమును చర్చించగలందులకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'నల్లగొండ తాలూకా మామిడేల దగ్గర పాలేరు నదికి ఆనకట్ట నిర్మించుటలో ఇంజనీర్లు లేవదీసిన స్పర్థలు అడ్డుతగిలి వాయిదా వేసే ఆలోచనకు దారి తీసిన విషయం చర్చించుటకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Re. 1

'Non-construction of tank-bund at Khadrabad village, Taluk Andole, District Medak, since 3 years.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'Non-repairing of sources of Tank at Andole Taluk, District Medak, since 30 years.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Re. 1

'Non-constructing of Devanoor Project at Andole Taluk, Medak District. Since ten years, the construction is pending.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Re. 1

'Surplus amount of Rs. 8 lakhs for Medak District, but hundreds of tanks are in poor condition.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'Non-construction of a bridge across 'Basannavagu' at Chowtakur village. Every year one or two months the road used to stop by floods.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'Non-starting of drainage works at Jogipet Town Municipality since 4 years.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the irregularities of the Cuddapah-Kurnool Canal System.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the negligence of Government to look after Irrigation facilities in Cheepurapalli Taluq.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the failure of Government to supply water to Narayana Sagaram of Budamuru village in Chipurapalli taluq.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the negligence of the Government to do masonary work to Billagedda channel at Vootapalli in Chipurapalli taluq.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the failure of the Government to take up Setu Bhimavaram Anicut Scheme.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'ప్రభుత్వము జిల్లా ఇరిగేషను కమిటీలను సక్రమవిధానంతో నిర్ణయించనందులకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'తెగిపోయిన చెరువులను, కుంటలను బాగుచేయుటయందు అశ్రద్ధ చూపుచున్నందులకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'చెరువు యొక్క నీటి కాలువలను బాగుచేయుటయందు ప్రభుత్వము శ్రద్ధ వహింపనందులకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'చిన్నగుంటలను బాగుచేసికొనుటకు గ్రామస్థులకు తగుప్రోత్సాహం, సౌకర్యము కలుగజేసి ఆర్థికసహాయము చేయుటలో విఫలమైనందుకు'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'కరీంనగరం తాలూకా శనిగరం ప్రాజెక్టులోనికివచ్చే కాలువ చెడిపోయి ప్రాజెక్టు సమయానికి నిండలేకున్నా ప్రభుత్వానికి పదేపదే చెప్పటం జరిగినా శ్రద్ధవహించనందులకుగాను.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'శనిగరం ప్రాజెక్టు ఆనకట్టకు బొంగులుపోయి, తూములు చెడిపోయి చాలా భాగం నీరు వృథాకావటంపై తగు శ్రద్ధ తీసుకోనందులకు.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'కరీంనగరం తాలూకా మత్తన్నపేట గ్రామం, తెగిపోయిన చెరువును సర్వే పూర్తయిన తదుపరికూడ యింతవరకు ప్రభుత్వం పూర్తిచేయనందుకు గాను.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'కరీంనగరం తాలూకా చిగురుమామిడి గ్రామానికి సంబంధించిన ఊర చెరువు మరియు పాల్కమ్మ చెరువులు సర్వే అయి చాలాకాలం గడిచినప్పటికీ వాటి మరమ్మత్తులగురించి తగు శ్రద్ధ తీసుకోనందులకుగాను.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the failure of the Government to take up the repairs of the breached tanks in the Tribal areas of Mulug and Narsampet taluqs, Warangal district.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the delay caused in the investigation work of Pochampadu Project.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the failure of the Government to include the execution of Remodelling of Sangam channel of Pakhal lake, Warangal district.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the failure of Government to carry out repairs to breached tanks in Warangal district.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the failure of the Government to take up the execution of remodelling of the remaining major part of the channels of the Lakhanavaram lake of Warangal district.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the failure of the Government to take up the alignment of channels of Ramappa lake, Warangal district.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకా (1) పెదమానూరు నేరెల్లవాగు నెల్లూరు (2) నందవరం, దశబందలు, యజ్ఞచెరువును బొగ్గువాగునుండి సప్లయిఛానలు తీయుట (3) కాదరుపూరు దశబందులు చెరువును అభివృద్ధి పరచుట చాలకాలము నుండి ప్రభుత్వం వారి పరిశీలనలో ఉన్నందున వెంటనే పూర్తిచేయుటకు గాను.'

To reduce the allotment of Rs. 4,91,600 for Irrigation by Rs. 100

'To discuss the inefficiency of the administration in Irrigation Department.'

The motions were negatived.

*DEMAND No. X — Heads of State, Ministers and Headquarters staff - Rs. 100*

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 10

'To know fuller details of the scheme of publication of District Gazettes.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Re. 1

'Non-allotment of quarters on monthly basis for M. L. A.s and also non-arranging a quarter for an M. L. A. only.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Re. 1

'Non-reducing of Ministers salaries to Rs. 500.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Re. 1

'To discuss the inefficiency of Police Department to trace out the murder cases in Vootapalli, Samaivalu and Ramayavalsa in Chipurapalli taluq.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Re. 1

'To discuss the negligence of RevenueDepartment to enquire into ownership of Cart route from Casividi to Gasbham.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Re. 1

'To discuss the failure of Irrigation Department Headquarters staff to instruct the executive staff to investigate the Billagodda Channel work.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Re. 1

'To discuss the failure of the Revenue staff to gather the full information of Flood Damages in Chipurapalli taluq.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 10

'పెద్దఉద్యోగుల జీతాలను తగ్గించి చిన్నఉద్యోగస్థుల జీతాలు పెంచనందులకు.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 10

'స్థానిక స్వపరిపాలన సంఘములనుండి పంపిన తీర్మానములను ప్రభుత్వముఅశ్రద్ధ చేయుచున్నందులకు.'

To reduce the allotment of Rs. 100 for Heads of State, Ministers and Headquarters staff by . Rs. 10

'తమ బాధ్యతలను సక్రమముగా నిర్వర్తించలేని ఉద్యోగులపై కఠిన చర్యలు గైకొననందులకు.'

